సాక్షి 24|7
వికారాబాద్
సోమవారం 28-8-2017



అనంతగిరిలో పర్యటిస్తున్న కలెక్టర్ దివ్యదేవరాజన్, వైద్య ఆరోగ్య, పర్యాటక శాఖల అధికారులు (ఫైల్)



ప్రయోగం సరే..
అమలేదీ?

- జిల్లాలో పరిశీలనాత్మకంగా టీకాస్ ప్రయోగం
- రైలు ప్రమాదాల నివారణకు ఉపయోగకరం
- విజయవంతమైనా అమలుచేయని అధికారులు

వివరాలు 10లో

మినీ FOCUS

'మూడో' హరితహారం
58 శాతమే

హరితహారం అనుకున్నంత వేగంగా సాగడం లేదు. మూడో విడత లక్ష్యంలో కేవలం 58 శాతం మాత్రమే పూర్తయింది.

వివరాలు 9లో

అనంతగిరిలో ప్రకృతి వైద్యశాల ఏర్పాటుకు ప్రభుత్వ సన్నాహం

- ఇటీవల పలుమార్లు పర్యటించిన వైద్య, పర్యాటకశాఖ ఉన్నతాధికారులు
- నేషనల్ డిస్పెన్సరీతో పాటు 50 పడకల ఆయుష్ మిషన్ ఆస్పత్రి
- పర్యాటక అభివృద్ధికి కోటి రూపాయలు కేటాయింపు
- కాలుష్యరహిత బ్యాటరీ వాహనాల ఏర్పాటు
- వైద్యంతోపాటు పర్యాటకంగా అభివృద్ధి చేయాలని యోచన



మరో కలికితురాయి!

జిల్లా సిగలో మరో కలికితురాయి చేరనుంది. ఇప్పటికే ఏడున్నర దశాబ్దాలుగా సేవలందిస్తున్న క్షయ చికిత్సా కేంద్రం సమీపంలోనే ప్రకృతి వైద్యశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న నూతన చికిత్సాలయానికి అనంతగిరి కొండల్లో నెలకొన్న సహజ సిద్ధమైన ప్రకృతి అందాలు, కాలుష్య రహిత వాతావరణం బాగా ఉపకరిస్తుందని పర్యావరణ శాస్త్రవేత్తలు, వైద్యాధికారుల సూచన మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అధిక రక్తపోటు, మధుమేహం, నడుము నొప్పి, ఊబకాయం, మెడనొప్పి..తదితర ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవడానికి ఇటీవల చాలామంది ప్రకృతి వైద్యంవైపు ఆసక్తి చూపిస్తున్నారు. ఈనేపథ్యంలో రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని సంకల్పించిన ప్రకృతి చికిత్సాలయానికి అనంతగిరి సరైన ప్రాంతమని ప్రభుత్వం భావిస్తుంది. ఇటీవల ఆయుష్ ఆస్పత్రి ఏర్పాటు కోసం అటవీశాఖ, పర్యాటక శాఖ, వైద్యశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులైన ఆయుష్ డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ప్రశాంత్‌కుమార్ ఝా, పర్యాటకశాఖ ఎండీ క్రిస్టీనా, మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు సీఈఓ సోనీబాల తదితర ఉన్నతాధికారులతో కలెక్టర్ దివ్యదేవరాజన్, అటవీశాఖ జిల్లా అధికారి శ్రీలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి దశరథ్, పర్యాటక అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించారు. – సాక్షి, వికారాబాద్

వివరాలు 2లో



తమకు ప్రభుత్వ పథకాలు అందించాలని ఆర్డీఓను కోరుతున్న గిరిజనులు (ఫైల్)

ప్రోత్సాహమేదీ?

గుడుంబా తయారీదారులకు ప్రత్యామ్నాయం చూపని సర్కార్

గుడుంబా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సారా తయారీ, విక్రయాలపై ఉక్కుపాదం మోపింది. అధికారులు అందుకు తగిన విధంగా చర్యలు తీసుకున్నారు. సారా తయారీదారులను ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే పలు పథకాలను రూపొందించి వీరిని ఆర్థికంగా ఆదుకుంటోంది. అయితే, జిల్లాలో మాత్రం పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. గుడుంబా తయారీ దారులపై ఇప్పటి వరకు వెయ్యికి పైగా కేసులు నమోదు కాగా.. కేవలం 168 మందికి మాత్రమే ప్రభుత్వం సాయం చేసి చేతులు దులిపేసుకుంది. దీంతో మిగిలిన వారు ఉపాధి లేక కుటుంబ పోషణ కష్టంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- పథకాలు అందాలంటే గతంలో కేసులుండాలంటున్న అధికారులు
- జిల్లాలో అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు 1,085 కేసులు
- 168 కుటుంబాలకే ప్రభుత్వ సాయం..
- ఆందోళనలో గిరిజన కుటుంబాలు
- సర్కార్ ప్రోత్సాహం కరువు

వికారాబాద్ అర్బన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు గుడుంబా రహిత జిల్లాగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగానే పలు తండాలపై దాడులు నిర్వహించి సారా తయారు దారులపై సుమారు 1,085 కేసులు నమోదు చేశారు. ఇందులో కొందరిని ఆయా మండలాల తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేశారు. మరికొందరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. అయితే, సారా నిషేధాన్ని దృష్టిలో ఉంచుకొని వీరికి పలుమార్లు ఆబ్కారీ అధికారులు, కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి.. సారా తయారీ మానేస్తే..

మిగతా 2వ పేజీలో ▶



మాట్లాడుతున్న జైపాల్‌రెడ్డి

'ఎత్తిపోతల'ను నిర్వీర్యం చేసిన సర్కార్

- పార్లమెంట్‌పై కేసీఆర్‌కు అవగాహన లేదు
- 2024 వరకు అసెంబ్లీ స్థానాల పెంపు లేదు
- కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి

కొడంగల్: జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంలోని లక్ష ఎకరాలకు సాగునీరు అందించే నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల

మిగతా 2వ పేజీలో ▶

రైతు దంపతులకు సన్మానం



ఆగంరెడ్డి దంపతులను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ

శామీర్‌పేట్(మేడ్చల్) : ఉత్తమ కూరగాయలు పండించే బాబాగూడకు చెందిన ఆగంరెడ్డి దంపతులను కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ సన్మానించారు. ఆదివారం నగరంలోని నారాయణగూడ కేశవమెమోరియల్‌లో బలరాం జయంతి పురస్కరించుకుని రైతు దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. రైతులను ప్రొత్సహిస్తేనే దేశానికి మనుగడ ఉంటుందన్నారు. విద్యుత్ బోర్డు డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఐఆర్‌ఐకే రిటైర్డ్ ఎంప్లాయి శ్రీనివాస్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యవహాక్ చంద్రశేఖర్, కిసాన్‌సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మరో కలికితురాయి!

సాక్షి, వికారాబాద్: ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన ప్రకృతి చికిత్సాలయానికి సుమారుగా 28 నుంచి 30 ఎకరాల స్థలం అవసరమవుతుందని ప్రభుత్వానికి సంబంధిత అధికారులు సూచించినట్లు తెలుస్తోంది. వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో అనంతగిరిలో సుమారుగా 140 ఎకరాల భూమి ఉంది. ప్రస్తుతం ఈ స్థలంలో క్షయ (టీబీ) చికిత్సాలయం కొనసాగుతుంది. ఇందులో నుంచి 30ఎకరాల వరకు స్థలం తీసుకొని ప్రకృతి చికిత్సాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం నగరంలోని అమీర్‌పేట్‌లో ఉన్న ప్రకృతి వైద్యశాలకు నిత్యం పెరుగుతున్న రోగుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని మరో వైద్యశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాష్ట్ర రాజధానికి కేవలం 76 కిలోమీటర్ల దూరంలో, ఔటర్‌రింగు రోడ్డు నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న అనంతగిరి ప్రాంతంలో ప్రకృతి సహజ సిద్ధమైన వాతావరణంలో ఆస్పత్రి ఏర్పాటు కానుంది.

పర్యావరణ హితం..

ఆయుష్ ఆస్పత్రితో పాటుగా ఔషధ మొక్కల (హెర్బల్ గార్డెన్) పెంపకానికి సంబంధించి ప్రత్యేకంగా గార్డెన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ గార్డెన్‌లో విరివిగా ఔషధ మొక్కలను పెంచనున్నారు. అధికారులు ఇప్పటికే అనంతగిరి అడవుల్లో పలు రకాలైన ఔషధ మొక్కలు ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఉన్న హరిత రిసార్ట్స్ విస్తరణ, పునరుద్ధరణకు కోటి రూపాయలు కేటాయించి అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాంతంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొంటున్నారు. అనంతగిరి గుట్టపై నుంచి వాహనాల రాకపోకలతో వాతావరణం కలుషితం కావడంతో బ్యాటరీ వాహనాలను వినియోగించాలని నిర్ణయించారు.

50 పడకల ఆయుష్ ఆస్పత్రి..

ప్రకృతి చికిత్సాలయంతోపాటుగా జాతీయ ఆయుష్ మిషన్ కింద అనంతగిరిలో 50 పడకలతో మరో ఆస్పత్రిని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రకృతి వైద్యంతో పాటు ఆయుర్వేదం, యునానీ, హోమియోపతి తదితర వైద్యసేవలన్నింటినీ అనంతగిరిలో ఒకేచోట అందించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళికను రూపొందించింది. కాలుష్యంలేని ప్రశాంతమైన వాతావరణంలో వైద్యసేవలు అందించడం ద్వారా రోగులకు మానసికంగానూ, శారీరకంగానూ ఉపశమనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించి ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో నిర్మించబోయే 50 పడకల ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం రూ.6 కోట్ల నిధులను మంజూరు చేసింది.

పర్యాటకం.. వైద్యం

అనంతగిరి ప్రకృతి సహజ అందాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఆహ్లాదకరమైన ప్రకృతి సోయగాల మధ్య వైద్యసేవలందించడంతో పాటు పర్యాటకంగా సైతం అభివృద్ధి చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. చికిత్స కోసం పలు ప్రాంతాల నుంచి వచ్చే రోగుల విడిది కోసం కాటేజీలు, గెస్ట్‌హౌస్‌లు, అద్దె గదులను నిర్మించనున్నారు. అనంతగిరిలోని సహజమైన ప్రకృతిని ఆస్వాదించేందుకు అవసరమైన అభివృద్ధి చేయాలని భావిస్తోంది. దీంతోపాటు ఔషధ మొక్కలను విరివిగా పెంచాలని సంబంధిత అధికారులకు సర్కార్ సూచించింది. పలు ప్రభుత్వ శాఖల సమన్వయంతో అనంతగిరిని వైద్యంతో పాటుగా పర్యాటకపరంగా సుందరీకరించి సమగ్రాభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇవన్నీ జరిగితే రాష్ట్రంలోనే వికారాబాద్ జిల్లా అనంతగిరి ప్రత్యేక వైద్య, పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది.



అనంత పద్మనాభస్వామి సన్నిధిలో పవనసుతుడి విగ్రహం

ప్రోత్సాహమేదీ?

▶ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షలతో ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పిస్తామని నచ్చజెప్పారు. దీంతో చాలా గిరిజన కుటుంబాలు సారా తయారు చేయడం మానేశాయి. బైండోవర్ అయిన వాళ్లు, కేసులు అయిన వాళ్లు తిరిగి సారా తయారు చేయబోమని అధికారులకు హామీ ఇచ్చారు.

168 కుటుంబాలకే ప్రోత్సాహం..

సారా తయారీ మానేసిన కుటుంబాలకు రూ. 2లక్షల విలువతో కూడిన, వారికి ఇష్టమైన రంగంలో ఉపాధి కల్పిస్తామని అధికారులు భరోసా ఇచ్చారు. దీంతో జిల్లాలో చాలా గిరిజన, ఇతర కులాలకు చెందిన కుటుంబాలు సారా తయారీకి స్వస్తి పలికారు. కాగా.. ప్రభుత్వ పథకాలు మాత్రం అందడం లేదు. ఇందుకు అధికారులు భిన్నంగా చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి నగదు ప్రోత్సాహం అందాలంటే.. తయారీదారులపై కేసు నమోదు అయి ఉండాలని, లేని పక్షంలో బైండోవర్ అయినా అయి ఉండాలని అంటున్నారు. కొత్తగా ఏర్పడిన వికారాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 1085 కేసులు నమోదయ్యాయి.

ఇందులో అత్యధికమంది సారా తయారు మానేసిన వారే ఉన్నారు. ఈ లెక్కన కనీసం 1000 మందికైనా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశం కల్పించాలి. కాని.. జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 168 కుటుంబాలకు మాత్రమే ఆటోలు, గొర్రెలు, గేదెలు, మేకలు వంటి వాటిని యంత్రాంగం అందించింది. ఇందులో 116 మంది గిరిజన కుటుంబాలు ఉండగా 52 ఇతర కులాలకు చెందిన కుటుంబాలు ఉన్నాయి. కేసులకు భయపడి సారా తయారు మానివేసిన వారికి ప్రభుత్వ ప్రోత్సాహం లభించడం లేదనే విమర్శలు ఉన్నాయి.

ఓ పక్కన సారా తయారు మానేసి ఉపాధిని పోగొట్టుకున్న గిరిజనులు, మరో పక్కన కేసులు ఉండటంతో కోర్టుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా రెండు వైపులా నష్టపోతూ ఆర్థికంగా నానా పాట్లు పడుతున్నామని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. తాము సారా తయారు మానేశామని, తమకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని పలు గిరిజన కుటుంబాలు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

కేసులకు భయపడి మానేశాం..

కేసులకు భయపడి సారా తయారు చేయడం మానేశాం. ఆబ్కారీ అధికారులు, తహసీల్దార్ అనేకసార్లు మా తండాలకు వచ్చి సారా తయారు చేయడం మానేయాలని చెప్పారు. సారా తయారు మానేస్తే ఇతర ఉపాధి చూపిస్తామన్నారు. అప్పటి నుంచి తీరు మార్చుకున్నాం. అయినా, ఉపాధి చూపించడం లేదు. తండాలో ఒకరిద్దరికి మాత్రమే ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు.

– చంద్రనాయక్, దోమ

అందరికీ సాయం చేయాలి..

సారా తయారు చేయవద్దని వందల సార్లు చెప్పారు. సారా తయారు మానేస్తే రూ. 2 లక్షలతో ఉపాధి కల్పిస్తామన్నారు. అధికారుల మాటలు నమ్మి ఎనిమిది నెలలుగా సారా తయారు మానేశాం. ఇప్పుడేమో కేసులు ఉంటేనే పథకాలు వర్తిస్తాయంటున్నారు. ప్రభుత్వ పథకాలు ఇవ్వడంలో అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారు. పరిచయం ఉన్న వాళ్లకే ఇస్తున్నారు. – సీతాబాయి, పాలెపల్లి తండా

దశల వారీగా ఇస్తున్నాం

168 కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందాయి. ఒక్కో కుటుంబానికి రూ. 2లక్షల చొప్పన వారు కోరిన రంగాల్లో ఉపాధి కల్పించేందుకు ప్రయత్నించాం. 2017కు జిల్లాలకు ఉన్న టార్గెట్ పూర్తి అయ్యింది. ఇటీవల మరో 360 పైచిలుకు జాబితాను ప్రభుత్వానికి పంపించాం. నిధులు రాగానే దశల వారీగా ఇస్తాం. ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన వాళ్లకు ముందుగా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

–కె.వరప్రసాద్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్

‘ఎత్తిపోతల’ను నిర్వీర్యం చేసిన సర్కార్

▶ మొదటి పేజీ తరువాయి

పథకాన్ని తెలంగాణ సర్కార్ నిర్వీర్యం చేసిందని కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం మధ్యాహ్నం పట్టణంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించిన పాలమూరును దగా చేశారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా కేసీఆర్ పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సాంకేతికంగా సాధ్యం కాదని స్పష్టం చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదించిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కొడంగల్ నియోజకవర్గం చిట్టచివరి అయకట్టు అవుతుందన్నారు. ఎట్టి పరిస్థితిల్లోనూ ఈ ప్రాంతానికి సాగు నీరు వచ్చే ప్రసక్తి లేదని చెప్పారు. ఈ విషయాన్ని పాలమూరు ఇంజనీర్లు పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా సర్కార్ చెవులకు ఎక్కడం లేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి మహబూబ్‌నగర్



జైపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

జిల్లాకు సాగునీటిని అందించే విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వివక్ష చూపుతున్నారన్నారు. నారాయణపేట పథకం కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓలను ఇప్పటి ప్రభుత్వం అమలు చేయడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ తీరుపై ఈ ప్రాంతంలో అఖిల పక్షనాయకులు, ప్రజలు పలు మార్లు ఆందోళనలు చేసినా సర్కార్ నుంచి స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టారాజ్యంగా జిల్లాలను విభజించి మరోసారి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలను త్రిశంకు స్వర్గంలోకి నెట్టివేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ వస్తే బాగుపడుతామని అందరూ భావించారని.. కేసీఆర్ మాత్రం ఆగమాగం చేస్తున్నారని విమర్శించారు. కొత్త జిల్లాలకు కేంద్ర సర్కార్ ఆమోదముద్ర లేదని ఆరోపించారు. ఎస్సీలకు భూపంపిణీ ఎక్కడపోయిందని జైపాల్‌రెడ్డి ప్రశ్నించారు. గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు అమలు చేయడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రజలు సుఖసంతోషాలతో బతికారని ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి గుర్తు చేశారు. నాటి ప్రజల జీవన ప్రమాణాలు ఇప్పుడు లేవని వాపోయారు. బ్యాంకుల్లో రైతుల అప్పులు అలాగే మిగిలిపోయాయని చెప్పారు. బీజేపీతో టీఆర్‌ఎస్ పార్టీ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందన్నారు. 2024 వరకు అసెంబ్లీ స్థానాలు పెరగవని చెప్పారు. పార్లమెంట్‌పై కేసీఆర్‌కు అవగాహన లేదన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్రాములుగౌడ్, సలీం, సుభాష్ నాయక్, దామోదర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కృష్ణంరాజు, నరోత్తంరెడ్డి, నరేందర్, హన్మిరెడ్డి ఉన్నారు.

ఒంటరితనం భరించలేక..

మహిళ ఆత్మహత్య

- మూడేళ్లుగా భర్త నుంచి దూరం
- ఒంటరితనం వేదనతో బలవన్మరణం

ఒంటరితనం అంటేనే అదొక వీడని భయం.. చుట్టూ ఎందరు ఉన్న ఏదో తెలియని వెలితి.. బాధ పంచుకోవడానికి ఓ తోడు.. కన్నీళ్లు తుడవడానికి ఓ నేస్తం.. మాట్లాడుకోవడానికి ఓ వ్యక్తి.. ఉంటే చాలు ఒంటరిననే భావన దరి చేరదు. అలాంటి తోడు లేక.. భర్తకు దూరమై బతకలేక ఓ మహిళా ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన పర్వత్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.


భాగ్యమ్మ మృతదేహం

బషీరాబాద్ (తాండూరు): బషీరాబాద్ మండలం పర్వత్‌పల్లికి చెందిన చాకలి బాలప్ప, అమృతమ్మ దంపతుల కూతురు భాగ్యమ్మ (23). మూడేళ్ల కిందట కర్ణాటక రాష్ట్రం జెట్టూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో వివాహం జరిగింది. పెళ్లైన కొన్నాళ్లకే భర్తతో విబేధాలు ఏర్పడి నెల రోజులకే పుట్టింటికి తిరిగివచ్చింది. అప్పటినుంచి తల్లిదండ్రులతో పాటు ఉంటూ కూలీ పనులకు వెళ్తుండేది. ఈ క్రమంలో మూడు రోజుల నుంచి ముభావంగా ఉంటుండేది. ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొం దుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అయి తే ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ సంఘటనపై తమకు మౌఖిక సమాచారం ఇచ్చారని, రాతపూర్వక ఫిర్యాదు అందలేదని ఎస్ఐ షర్ఫొద్దీన్ తెలిపారు. అయితే తమ కుమార్తె కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్యకు పాల్పడింద ని కుటుంబసభ్యులు చెబుతున్నారు. మృతదేహన్ని తాండూరు మార్చురీలో భద్రపరిచారు.

రోజూ 18 టన్నుల వ్యర్థాలు

సాక్షి, హైదరాబాద్: వినాయచవితి సందర్భంగా ఖైరతాబాద్ మహా గణపతితో పాటు ఖైరతాబాద్ రైల్వే గేటు, మార్కెట్ తదితర చౌరస్తాల్లో వెలువడుతున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు శానిటరీ సిబ్బంది శుభ్రం చేస్తున్నారు. ప్రతి రోజు 18 టన్నుల వ్యర్థాలను ప్రత్యేక వాహనాల్లో తరలిస్తున్నారు. జీహెచ్ఎంసీ సర్కిల్–10ఎ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు, ఏఎంహెచ్ఓ భార్గవ్‌ల ఆదేశాల మేరకు ఖైరతాబాద్ మహాగణపతి ప్రాంగణం నుంచి చెత్తను ఎప్పటికప్పుడు తరలిస్తున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు తెలిపారు.

ఈ బాలిక ఆచూకీ తెలిస్తే చెప్పండి



సాక్షి, హైదరాబాద్: రోడ్డుపై ఒంటరిగా కూర్చున్న మూగ, చెవిటి అమ్మాయిని పంజాగుట్ట పోలీసులు అక్కున చేర్చుకున్నారు. పోలీ సుల వివరాల ప్రకారం.. ఆదివారం సాయం త్రం 5 గంటల సమయంలో నాగార్జున సర్కిల్ మార్గంలో ఉన్న హిమాలయా బుక్‌హౌస్ వద్ద 15 ఏళ్ల బాలిక ఒంటరిగా కూర్చుని ఉంది. అటువైపుగా వెళ్తున్న పెట్రోలింగ్ పోలీసులు గమనించి ఆమె వివరాలు ఆరా తీసేందుకు ప్రయత్నించగా బాలికకు మూగ, చెవుడు ఉన్నట్లు నిర్ధారించారు. నింబోలిఅడ్డలోని కస్తూర్బా అనాథ శరణాలయానికి తరలించారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు 9490616610, 7382296629లో సంప్రదించాలని ఎస్సై బ్రహ్మ మురారి తెలిపారు.

విద్యుత్‌తీగలకు వ్యక్తి బలి

- వేలాడుతున్న తీగలకు తగిలి వ్యక్తి దుర్మరణం
- రేగడిమైలారంలో విషాదం


వడ్లరాజు

బొంరాస్‌పేట: విద్యుత్ తీగలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ప్రమాదకరంగా మారినా అధికారులు స్పందించకపోవడంతో ప్రజల ప్రాణాలు బలవుతున్నాయి. తాజాగా బొంరాస్‌పేట మండలం రేగడిమైలారంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని రేగడిమైలారంలో ఓ మతి స్థిమితం లేని వ్యక్తి విద్యుత్ తీగలు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం బొంరాస్‌పేట పోలీస్‌స్టేషన్ చోటుచేసుంది. గ్రామానికి చెందిన వడ్ల రాజు (32)కు మతిస్థిమితం లేదు. మతి స్థిమితం లేకపోవడంతో రోజూ గ్రామంలో సంచరిస్తూ అందరి ఇళ్లల్లో భోజనం చేస్తూ కాళం వెళ్లదీస్తుండేవాడు. అయితే ఆదివారం మధ్యాహ్నం శ్యామలయ్యగౌడ్ పొలంలో తిరుగుతుండగా వేలాడుతున్న విద్యుతీగలు తగిలాయి. విద్యుదాఘాతంతో వడ్ల రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబసభ్యురాలు చంద్రబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం కోసం కొడంగల్ ఆస్పత్రికి తరలించారు.

వంట చేయలేదని వదినను హత్య చేసిన మరిది

సాక్షి, హైదరాబాద్: వంట చేయలేదన్న ఆగ్రహంతో వదిన తలపై ఫ్యాన్‌తో దాడి చేసి హత్య చేసిన ఘటన ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం జరిగింది. ఎస్సై నరేందర్ వివరాల ప్రకారం... ఫలక్‌నుమా సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన రహీమున్నీసా(33), ఇసాముద్దీన్ దంపతులు. వీరికి నలుగురు పిల్లలు. కాగా ఐదారు నెలల క్రితం భర్తను వదిలేసిన రహీమున్నీసా తన మరిది ఖయాముద్దీన్(30)తో కలిసి సహ జీవనం చేస్తోంది. చికెన్ దుకాణంలో పనిచేసే ఖయాముద్దీన్ శనివారం అర్ధరాత్రి ఇంటికి వచ్చి వంట చేయలేదంటూ రహీమున్నీసాతో గొడవకు దిగాడు. ఈ క్రమంలోనే వారి మధ్య వాగ్వాదం పెరగడంతో ఆగ్రహానికి గురైన ఖయీముద్దీన్ అక్కడే ఉన్న ఫ్యాన్ గడ్డతో తలపై బాదాడు. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది. మృతురాలి సోదరుడు మహ్మద్ రఫిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖయాముద్దీన్‌పై హత్య కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మంతన్‌గౌరెల్లిలో ఎక్సైజ్ దాడులు.. ముగ్గురి అరెస్టు


మంతన్‌గౌరెల్లిలో పోలీసుల సోదాలు


బెల్లం పానకం పారబోస్తున్న పోలీసులు

యాచారం(ఇబ్రహీంపట్నం): మంతన్‌గౌరెల్లిలో ఆదివారం ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ పోలీసులు పలు ఇళ్లపై దాడులు చేశారు. ఎక్సైజ్ సీఐ శ్రీనువాస్‌రెడ్డి తెలిపిన వివరాలు.. మంతన్‌గౌరెల్లి గ్రామానికి చెందిన భానోత్ పంతు వద్ద 5 లీటర్ల సారా, 50 లీటర్ల బెల్లం, పానకం, ఆలంపల్లి నారాయణ ఇంట్లో 50 కిలోల బెల్లం, నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం సరఫరా చేస్తున్న మాల్‌కు చెందిన అజయ్‌కుమార్ శర్మను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 210 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసు చేస్తున్నట్లు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తల్లీపిల్లల అదృశ్యం


తప్పిపోయిన తల్లిపిల్లలు

యాలాల (తాండూరు): తల్లీతో పాటు ఇద్దరు పిల్లలు అదృశ్యమైన సంఘటన యాలాల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ వివరాల ప్రకారం.. యాలాలకు చెందిన షబ్బీర్ అహ్మద్ భార్య రుక్సాన బేగం, పిల్లలు ముస్కాన్, అఫాన్‌లను తీసుకొని ఈనెల 26వ తేదీన స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లింది. ఆ రోజు నుంచి ఇంటికి తిరిగి రాలేదు. ఈ విషయమై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పశువుల వ్యాపారి బైండోవర్

యాలాల (తాండూరు): పశువుల వ్యాపారిని యాలాల పోలీసులు ఆదివారం బైండోవర్ చేశారు. ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ వివరాల ప్రకారం.. తాండూరుకు చెందిన అబ్దుల్ కరీం మండలంలోని రాఘవపూర్ సమీపంలో రెండు నెలలుగా పశువులను మేపుతున్నాడు. బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువులను విక్రయించకుండా ముందస్తుగా బైండోవర్ చేశారు.

ఫ్లై ఓవర్ అడ్డుగోడపైకి దూసుకెళ్లిన లారీ


ఔటర్‌పై అడ్డుగోడపైకి ఎక్కిన లారీ ముందు భాగం

ఇబ్రహీంపట్నం రూరల్: డ్రైవర్ నిర్లక్ష్యంగా కారణంగా లారీ అదుపు తప్పి ఔటర్ రింగ్ రోడ్డు ఫ్లైఓవర్‌పై ఉన్న అడ్డుగోడపై దూసుకెళ్లిన ఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగ్లూర్ ఔటర్‌రింగ్‌రోడ్డు వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. వైజాగ్ నుంచి శంషాబాద్‌కు ఇనుప తీగల లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ బొంగ్లూర్ ఆదిబట్ల వెళ్లే దారిలో అదుపు తప్పింది. ఫ్లైఓవర్‌పైనే ఉన్న అడ్డుగోడ లారీ ముందు భాగం ఎక్కింది. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

దూడలను తరలిస్తున్న లారీ పట్టివేత

శంషాబాద్ రూరల్(రాజేంద్రనగర్): అక్రమంగా తరలిస్తున్న 4 దూడలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని కిషన్‌గూడ సమీపంలో ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ అహ్మద్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం.. షాబాద్ మండలం సర్దార్‌నగర్ సంత నుంచి నాలుగు దూడలను లారీలో తీసుకుని హైదరాబాద్ వెళ్తున్నారు. బెంగళూరు జాతీయ రహదారిపై కిషన్‌గూడ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేయగా.. దూడలను తరలిస్తున్న లారీ పట్టుబడింది. పశువుల వ్యాపారి ఎండీ.ముల్తాని, లారీ డ్రైవర్ ఎండీ.నజీర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దూడలను పెద్దషాపూర్ సమీపంలోని సత్యం శివం గోశాలకు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

హయత్‌నగర్(ఇబ్రహీంపట్నం): ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... తట్టిఅన్నారం అయ్యప్ప కాలనీకి చెందిన బండారి భిక్షపతి కూలిపనులు చేస్తుంటాడు. ఈ నెల 23న మద్యం మత్తులో భార్యతో గొడవపడిన భిక్షపతి బాత్‌రూంలోకి వెళ్లి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తీవ్రంగా గాయపడడంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశ్యాన భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
30.2°/23.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్



- సమయం, డబ్బు ఆదా
- వినూత్నంగా గుంటుకలు తయారు చేస్తున్న అశోక్
- రాష్ట్ర వ్యాప్తంగా ఆదరణ
- వినియోగంపై రైతుల మొగ్గు



అశోక్ తయారు చేసిన గుంటుక యంత్రం

అన్నదాతకు సాయంగా గుంటుకలు

ఇబ్రహీంపట్నం రూరల్:

పెరిగిన ధరలతో వ్యవసాయం భారమైతుంది. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు తన వంతు ఎదైనా చేయాలని తనలోని సృజనాత్మకతతో , తను చేసే పనిలో ప్రతిభ కనబర్చాలంటే ఏదో చేయాలనే పట్టుదలతో కృషి చేశాడు. రైతుల కోసం ఏదైనా చేయాలనుకున్నాడు. తక్కువ ఖర్చుతో గుంటుక తయారు చేసి తన ప్రతిభ చాటుకున్నాడు. అలాగని అతనో ఇంజినీర్ కాదు.. పదో తరగతి సైతం పాస్ కాలేదు. ఆయన తయారు చేసిన గుంటుకలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయనకు ఇప్పుడు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నాయి.

లీటరు పెట్రోల్‌తో ఎకరం పొలం..

ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామానికి చెందిన తుంకోజు బ్రహ్మాచారి కుమారుడు అశోక్ . ఆరోతరగతి వరకు చదువుకుని కులవృత్తి అయిన కమ్మరిపని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పైపులకు త్రెడ్డింగ్, వెల్డింగ్ వర్క్స్ చేస్తుంటాడు. రైతులకు తక్కువ ధరతో గుంటుకలు తయారు చేసి ఇస్తే బాగుంటుందని మొదటి తన ప్రయత్నాన్ని ప్రారంభించాడు. మొదట్లోనే విజయం సాధించాడు. స్కూటర్ ఇంజన్ అమర్చి ఇనుప కడ్డీలతో బేరింగ్‌లు ఏర్పాటు చేసి వివిధ రకాల గుంటకలు తయారు చేస్తున్నారు. రెండు చక్రాలు ఇనుప కడ్డీలతో చేసి మిని ట్రిల్లర్ ఆకారంలో అమర్చి దానికి క్రింద గుంటుక పెట్టి ఆకర్షనీయంగా తయారు చేస్తున్నాడు. నాలుగు గేర్లు పనిచేస్తాయి. కానీ రెండు మాత్రమే వినియోగిస్తున్నారు. లీటరు పెట్రోల్‌తో గంట సేపట్లోనే ఎకరా పొలం దున్నేందుకు వీలుగా వీటిని రూపొందిస్తున్నాడు. టమాట, పత్తి, మిరప పంటలతో పాటు ఇతర పంటలను దున్నడానికి వీలుగా ఉంటుంది. ట్రాక్టర్‌తో దున్నడం ఇబ్బంది సమయం ఎక్కువ ధర ఎక్కువగా కాబట్టి ఇలాంటి అవిష్కరణలకు అశోక్ తెరతీశాడు. ప్రస్తుతం ట్రాక్టర్‌కు గంటకు రూ.800తీసుకుంటున్నారు. ట్రాక్టర్‌తో ఎకరా పొలం దున్నాలంటే కనీసం 8లీటర్ల డిజిల్ ఖర్చవుతుంది. అశోక్ తయారు చేసిన గుంటకతో మాత్రం టీటర్ పెట్రోల్‌తోనే గంటలోపు దున్నేయొచ్చు.



మరో యంత్రంతో అశోక్..

ఇప్పటికే మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గొండ, దేవరకొండ ప్రాంతాలకు 20కి పైగా ఈ గుంటుక యంత్రాలను అశోక్ తయారు చేసి అందజేశాడు. అర్డర్లు ఇస్తే వారం రోజుల్లో తయారు చేసి ఇస్తున్నాడు. ధర రూ.17 వేలకు ఒకటి చొప్పున అమ్ముతున్నాడు. విరివిగా కోనుగోళ్లు పెరిగాయని చెబుతున్నాడు. ఒక్క గుంటుకే కాకుండా నాగళ్లు, పలుగు అమర్చుకునేల తయారు చేశాడు.

రైతుల కోసం పరితపిస్తాను



నాలోని ప్రతిభ ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో నూతన అవిష్కరణలకు పదునుపెట్టాను. అందులో భాగంగానే తక్కువ ఖర్చుతో గుంటుక యంత్రాన్ని తయారు చేశాను. అంతకు ముందు రెండు వివధ అకృతులతో ఉండే యంత్రాలను తయారు చేశాను. తక్కువ ఖర్చు ఎక్కువ మన్నిక వస్తుంది. ప్రభుత్వం నాకు సహకరిస్తే ఇంకా కొత్త ఆవిష్కరణలు చేస్తా. రైతన్నల కోసం తపించే హృదయం నాది. నా కల నేరవేరింది. నేను తయారు చేసిన యంత్రాలకు మార్కెట్లో మంచి ఆదరణ ఉంది. భవిష్యత్తులో మరిన్ని తయారు చేస్తా.

– తుంకోజు అశోక్, దండుమైలారం

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు


సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	130	150

మండలం ఏర్పడినా పాత పేరే



బంట్వారం(కోట్‌పల్లి): గతేడాది అక్టోబర్‌లో కోట్‌పల్లి మండలంగా ఏర్పడింది. అయినప్పటికీ స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోర్డును మాత్రం మార్చ లేదు. ఇప్పటికీ పెద్దేముల్ మండలంగానే ఉంది. ఇది చూసిన కోట్‌పల్లి గ్రామస్తులు నిత్యం విస్మయం వ్యక్తంచేస్తున్నారు. మండలంగా ఏర్పడి దాదాపు 10 నెలలు కావస్తున్నప్పటికీ, ఇంకా బోర్డు ఎందుకు మార్చలేదని మండిపడుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

నిలిచిన నిర్మాణం

- ఇబ్బందిగా అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ
- స్థలం సరిపోక అవస్థలు పడుతున్న చిన్నారులు
- పట్టించుకోని అధికారులు



సుల్తాన్‌పూర్‌లో ఆగిపోయిన అంగన్‌వాడీ భవనం



జెడ్పీచైర్‌పర్సన్ వేసిన శిలాఫలకం

బంట్వారం: మండలంలోని సుల్తాన్‌పూర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోయింది. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. స్థానిక కమ్యూనిటీ హాలులో ప్రస్తుతం దీన్ని కొనసాగిస్తున్నారు. స్థలం సరిపోక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. 2010లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న పట్నం సునీతారెడ్డి అంగన్‌వాడీ భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఇందుకు అవసరమైన నిధులు కూడా జెడ్పీ నుంచి మంజూరు చేశారు. కాని అప్పట్లో పనులు చేపట్టిన గుత్తేదారు పిల్లర్ల స్థాయిలో నిర్మించి నిలిపేశారు. దాదాపు ఏడేళ్లు కావస్తున్నా పనులు మాత్రం పూర్తికాలేదు. ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఇప్పటికైనా వెంటనే స్పందించి అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వెంటనే పనులు చేపట్టాలి

నిధులు మంజూరైనప్పటికీ ఏళ్ల తరబడి పనులు పూర్తిచేయడంలేదు. కమ్యూనిటీ భవనంలోని ఒక గది ని వాడుకుంటున్నాం. దీంతో సరిపోను స్థలం లేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. స్టోర్ రూంలేక ఇబ్బందిగా ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి. ఆగిపోయిన భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి.



– రాములమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త

న్యూస్ బాక్స్

టీఆర్‌ఎస్‌కు పెరిగిన ప్రజాదరణ

– పార్టీ మండల అధ్యక్షుడు సురేష్



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

వికారాబాద్: టీఆర్‌ఎస్ ప్ర భుత్వం పట్ల ప్రజాదరణ బాగా పెరిగిందని పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ అన్నారు. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో వైస్ ఎంపీపీ అంజయ్యగౌడ్ పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఉన్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలకు దిగుతున్నారన్నారు. ఇకముందు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేలా ప్రతీ గ్రామానికి పైపులైన్ వేసి ఓహెచ్‌ఆర్ ట్యాంకులు చేపట్టారాన్నారు. మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల మరమ్మతులు కొనసాగుతున్నాయన్నారు. గ్రామాల్లో తట్టెడు మట్టిపోయని కాంగ్రెస్ నాయకులు ఉనికి కోసం ప్రభుత్వంపై, సీఎం కేసీఆర్ కుటుంబంపై ఆసత్యా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

రేపు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

పరిగి: వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం పరిగిలో ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లికార్జున్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

– కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ కామేశ్వర్‌రావ్



మాట్లాడుతున్న సీనియర్ మేనేజర్ కామేశ్వర్‌రావు

నవాబుపేట: బ్యాంకులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకుని తద్వారా అభివృద్ధి చెందాలని కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ కామేశ్వర్ రావ్ అన్నారు. మండలంలోని నారెగూడ (పూలపల్లి) కెనరా బ్యాంకులో క్రెడిట్ క్యాంపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను రైతులు, బ్యాంకు ఖాతాదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంకు ఎప్పుడు రైతుల శ్రేయస్సు కోసం పని చేస్తుందన్నారు. హౌజింగ్, కార్, ట్రాక్టర్, టూ వీరల్, ఎడ్లబండి, వ్యాపార, తదితర రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తే మరిన్ని రుణాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బాబురావ్, సిబ్బంది, సర్పంచ్ తిరుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

డీఎస్ఎంఎం జాతీయ సదస్సును జయప్రదం చేయండి


డీఎస్ఎంఎం సదస్సుకు వెళ్తున్న కేవీపీఎస్ నాయకులు

వికారాబాద్ అర్బన్: దళిత్ శోషన్ ముక్తి మంచ్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలన్నయ్య, ఆర్.మహిపాల్ కోరారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఏర్పడ్డ డీఎస్ఎంఎం జాతీయ సదస్సు ఈనెల 27, 28న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఆయా మండలాల నుంచి యువత, కేవీపీఎస్ నాయకులు తరలివెళ్లారన్నారు. డీఎస్ఎంఎం దళితుల పక్షాన పోరాడుతోందన్నారు. ఈ సదస్సులో దళితుల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

రేపు వాలీబాల్ టోర్నీ

వికారాబాద్ అర్బన్: క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 29న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హన్మంత్‌రావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 28న వికారాబాద్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో పోటీల్లో పాల్గొనే జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

గనుల తవ్వకాలకు అనుమతులివ్వాలి

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి అవుటి రాజశేఖర్

వికారాబాద్ అర్బన్: మూతబడ్డ నాపరాతి గనుల్లో తవ్వకాలకు వెంటనే సింగిల్ విండో విధానంతో అనుమతులు ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి అవుటి రాజశేఖర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తాండూరు డివిజన్‌లోని బషీరాబాద్ మండలంలో ఉన్న నావల్గ, జీవన్గీ, ఎక్మాయి, కార్విచెడ్ తదితర గ్రామాల పరిధిలో ఏళ్ల తరబడి ప్రభుత్వ అనుమతులతో నాపరాతి తవ్వకాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పుడు తాండూరు సబ్ కలెక్టర్ అకస్మాత్తుగా నాపరాతి తవ్వకాలకు అనుమతులు లేవంటూ సీజ్ చేయడంతో వేలమంది కార్మికులు ఉపాధిని కోల్పోయారన్నారు. పదిహేను రోజులుగా జీవనోపాధిని కోల్పోయి అవస్థలు పడుతున్నారన్నారు. గనుల తవ్వకాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్నా అనుమతులు ఇవ్వడంలేదని పేర్కొన్నారు. మంత్రి అక్కడి విషయాలపై దృష్టి పెట్టకపోవడం దారుణమని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గనుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని, సీజ్ చేసిన యంత్రాలను వెంటనే అందజేయాలని కోరారు.

ఉపాధ్యాయ నియామకాలు వెంటనే చేపట్టాలి

టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్

పరిగి: ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి, అభివృద్ధికి వెంటనే ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా ఉపాధ్యాయ నియామకాలు లేక అభ్యర్థులు కోచింగుల పేరిట వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే నియామకాలు చేపట్టాలని పేర్కొన్నారు. 10వ పీఆర్సీ ఆధారంగా కేజీబీవీల్లోని ఆయా స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచాలని కోరారు. 2004 తరువాత ఉద్యోగంలో చేరిన వారందరికీ సీపీఎస్ నుంచి విముక్తులను చేయాలని పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకునే వీలున్నా పట్టించుకోవటంలేదని ఆరోపించారు.

నేత్రదానంపై అవగాహన వాక్

హైదరాబాద్: నేత్ర దానం చేయాలని కోరుతూ ఆదివారం నెక్లెస్‌రోడ్డులో దేవనార్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన వాక్ నిర్వహించారు. పీపుల్స్‌ప్లాజా వద్ద ప్రారంభమైన వాక్‌ను జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, అంతర్జాతీయ క్రికెటర్ అంబటి రాయుడు ప్రారంభించారు. కళ్లు లేని వారికోసం నేత్రదానం చేయాలని కోరారు. దేవనార్ పాఠశాల విద్యార్థుల ప్ల కార్డులతో వాక్‌లో పాల్గొన్నారు.

పేదల లబ్ధికి కేంద్ర పథకాలు

- బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు


కొడంగల్ రూరల్: మాట్లాడుతున్న కరణం ప్రహ్లాద్‌రావు


పరిగి: బూత్‌లెవెల్ కార్యకర్తలతో మాట్లాడుతున్న దృశ్యం

కొడంగల్ రూరల్: పేదలకు లబ్ధి చేకూరేలా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్‌హాలులో నియోజక వర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీజేపీని పటిష్టం చేసేందుకు బూత్ స్థాయి కమిటీలు పర్యవేక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను తెలియజేసేందుకు కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ క్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ ప్రచారం అందిస్తూ నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధిని వివరించాలన్నారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా యువమోర్చా కార్యవర్గ సభ్యులు బంటు రమేష్, అడ్వకేట్ బస్వరాజ్, సీనియర్ నాయకులు కరెంటు రాములు, నాయకులు భాస్కర్, బందెప్ప, కరాటే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో..

పరిగి: బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు అన్నారు. పరిగిలో ఆదివారం ఏర్పాటు చేసిన బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలకు క్షేత్రస్థాయిలో ఇప్పటి నుంచే కసరత్తు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక పారదర్శక పాలనతో అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతున్నాయన్నారు. కార్యకర్తలు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంటయ్యగుప్త, జిల్లా కార్యదర్శి రాంచందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటయ్యగౌడ్, నాయకులు రవికుమార్‌గౌడ్ బాలకృష్ణారెడ్డి, హరికృష్ణ, అంజనేయులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సరదాగా.. కాసేపు





కేరింతలు కొడుతూ అంతా ఉత్సాహంగా కనిపించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అంతా ఉల్లాసంగా గడిపారు. క్రీడల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఫిజికల్ లిటరసీ డే కార్యక్రమం ఆదివారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం ముందు నిర్వహించారు. ప్రధానంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్లైండ్ ఫోల్డెడ్ పేరిట క్రికెట్ ఆడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విజయత్రిపురాని జుంబాను, యోగాను డాక్టర్ మణిపవిత్ర, బాలీవుడ్ డ్యాన్స్‌ను దీపక్ మౌర్య ఆధ్వర్యంలో నిర్వహించారు. సైకిల్ విన్యాసాలను చేస్తూ విద్యార్థులు, యువత ఆకట్టుకున్నారు. – హైదరాబాద్

కాంట్రాక్టు ఉద్యోగులతో వెట్టి చాకిరీ

- ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి
- ఎస్ఎస్ఏ ఉద్యోగ జేఏసీ జిల్లా కమిటీ డిమాండ్


సమావేశంలో మాట్లాడుతున్న బసిరెడ్డి

పరిగి:

సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ)లో కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్న ఉద్యోగులతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటోందని ఎస్ఎస్ఏ ఉద్యోగ జేఏసీ జిల్లా కమిటీ ఆరోపించింది. పరిగి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ఏ ఉద్యోగ జేఏసీ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు తమ తమ సంఘాల తరపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకమీద ఎస్ఎస్ఏలో కాంట్రాక్టు ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు చేసే ప్రతీ పోరాటానికి అండగా ఉంటామన్నారు. వారి న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగులకు రూ.16 వేల వేతనం ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ మంది ఉద్యోగుల్ని నియమించామనే సాకుతో తమకు నెలకు రూ.11 వేలు మాత్రమే ఇస్తూ పొట్టకొడుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, మహిళలకు వేతనంతో కూడిన చైల్డ్‌కేర్ సెలవులు, ఉద్యోగులకు సంవత్సరంలో 22 సెలవులు ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించటంతో పాటు టెర్మినేషన్ లేకుండా 12 నెలల వేతనం ఇవ్వాలన్నారు. ఇకమీద మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల జేఏసీల ఏర్పాటు చేసి ప్రభుత్వంపై తమ హక్కుల సాధనకు ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బసిరెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఎస్ఎస్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, జిల్లా నాయకులు శ్రీశైలం, చంద్రశేఖర్, వెంకట్‌రాం, వెంకటేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



హోటల్‌కు రిక్షాలో నీరు తీసుకొస్తున్న బాలుడు



కరన్‌కోట్‌లో పశువుల కాపరిగా బాలుడు

పాలబుగ్గల జీతగాళ్లు

బడి బయటే బాల్యం

- అందని ద్రాక్షగా ఉచిత నిర్బంధ విద్య
- పేదరికంతో పాఠశాలకు దూరం
- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ఓ ప్రహసనం

కరన్‌కోట్ (తాండూరు):

పసిబుగ్గల ప్రాయంలో ఆడుతూపాడుతూ పలక, బ లపం పట్టి అక్షరాలు దిద్దాల్సిన చిన్ని చేతులు, కష్ట మంటే ఎ గరకుండా చదువులమ్మ ఒడిలో సేద తీరాల్సిన బాల్యం బ డి బయటే మగ్గుతోంది. బడిలో భావిభారత పౌరులుగా ఎ దగాల్సిన వయసులో బాలకార్మికులుగా మారుతున్నారు. ఎంతోమంది బడీడు పిల్లలు పశువుల కాపరులుగా, వ్యవసాయ కూలీలుగా జీవనం గడుపుతు న్నారు. మరికొందరు పిల్లలు హోటల్లు, మెకానిక్ షెడ్లు, కిరాణ దుకాణాల్లో, ఇటు క బట్టీలు, పాలిష్ మిషన్‌లలో బాలకార్మికులుగా బతుకులీడిస్తున్నారు. పట్టణాల్లో కూడా చిన్నచిన్న పరిశ్రమలు మొ దలు కార్ఖానాల్లోనూ పసిమొగ్గలు పనిలో కొనసాగు తున్న తీరు చట్టాల అమలు తీరును ప్రశ్నిస్తున్నాయి. రెక్కాడితేగా ని డొక్కాడని తమ కుటుంబాలకు పూట గడవాలంటే తమ తో పాటు పిల్లలు పనిలోకి వెళ్లక తప్పదని వారి తల్లిదం డ్రు లు తెగేసి చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు, అవగా హన లోపం కారణాలేవైనా బంగారు భవిష్యత్తు ఉన్న పిల్లలు బాల కార్మికులుగా మారుతున్న సంఖ్య రోజురో జుకు పెరుగుతూనే ఉందనేది చేదు వాస్తవం. బడీడు పిల్లలైన బాలబాలికలందరికీ ఎన్నో హక్కులు, చట్టాలు అమల్లోకి వచ్చినా ఆచరణలో సఫలీకృతం కావడం లేదు. కేంద్ర ప్రభు త్వం విద్యాహక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చి ఎనిమిదేళ్లు దాటిపోయినా నేటికీ అమలు తీరు లోపభూయిష్టంగానే ఉంది. బా లల సంరక్షణ చట్టాలు, బాలల హక్కులు, చట్టాలు నిర్వీర్యమవుతున్నయి.ఎన్ని కల్లో ఇచ్చిన హామీ కేజీ నుంచి పీజీ వర కు ఉచిత నిర్బంధ విద్య ఇప్పుడు ప్రభుత్వానికి గుర్తుందో లేదో కూడా తెలియదు. బాల కార్మికులను బడిలో చేర్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు.

బడి బయట బాల్యం

అధికారుల లెక్కల ప్రకారం జిల్లా పరిధిలోని 18 మండలాల్లో 1,200 మంది బాలబాలికలు బడి బయటే ఉన్నారు. అనాధికరికంగా ఈ సంఖ్య 2 వేలకు పైగా ఉంటుంది. నాపరాతి పరిశ్రమకు కేంద్రంగా ఉన్న తాండూరులో దశాబ్దాల తరబడి బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతోంది.


అమలు కాని నిర్బంధ విద్య

6 నుంచి 14 ఏళ్లలోపు బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్య అందించాలని కేంద్రం ప్రభుత్వం 2009లో చట్టం తీసుకురాగా 2010 ఏప్రిల్‌లో అమల్లోకి వచ్చింది. ఈ చట్టాన్ని సక్రమంగా అమలయ్యేలా చూడడం ప్రభుత్వంతోపాటు స మా జంలోని ప్రతి పౌరిడి బాధ్యత అయితే ఆచరణలో విఫలమవుతడడంతో బాలలు బాల కార్మికులుగా బతుకీడుస్తున్నారు.

నివారణ చర్యలు

- గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు పాఠశాల, చదువు ప్రాముఖ్యంపై అవగాహన కల్పించాలి.
- బడి బయట పిల్లలను గుర్తించి వారికి ఉచితంగా విద్య అందించాలి.
- కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందిస్తే చిన్నారులను కుటుంబీకులు పాఠశాలకు పంపుతారు.
- చట్టాలను సక్రమంగా అమలు చేయాలి.
- పిల్లలను పనుల్లో చేర్చుకోకుండా దుకాణాలు, హోటళ్లు, ఇటుక బట్టీల యజమానులకు అవగాహన కల్పించాలి.

బడికెప్పుడూ పోలే



పొద్దుగాలనే బర్లు మేపనికే పోయి సాయంత్రం ఇంటికి వస్తా. మా బర్లతో పాటు వేరేవాళ్ల బర్లు కూడా ఉన్నాయి. వాళ్లు ఇచ్చె పైసలు ఇంట్ల ఇస్తా. ఇప్పటివరకు పాఠశాలకు వెళ్లలేదు. మా ఇంటి చుట్టు పక్కల పిల్లలను చూసి చదువుకోవాలని ఉన్న మా నాయిన వద్దంటున్నాడు.

– బాలుడు, కరన్‌కోట్

బీఎస్పీ అభివృద్ధికి కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు బాలయ్య

వికారాబాద్ అర్బన్: పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బాలయ్య కోరారు. వికారాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 నాటికి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలకు నమ్మకం పోయిందని, ఇదే అవకాశంగా పార్టీని ప్రజల్లోకి తీసుకుపోవాలని చెప్పారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తే తప్పకుండా సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. బహుజనులను ఏకం చేయాల్సిన అవసరం పార్టీ కార్యకర్తలపై ఉందని గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో పూర్తిస్థాయి కమిటీలను వేసి పలు కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ వికారాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు పెద్ది అంజయ్య, తాండూరు నియోజకవర్గ అధ్యక్షుడు గౌతమ్ కుమార్, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు కాశీనాథ్, నాయకులు వెంకటరత్నం, శాణప్ప పాల్గొన్నారు.



యాలాల: మిషన్ భగీరథలో భాగంగా గుంతల నుంచి తీసి రోడ్డుపై వేసిన మట్టి



కాగ్నా బ్రిడ్జిపై మిషన్‌భగీరథ పైపులు (విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతం)



గణపయ్యా.. నిమజ్జనం ఎలాగయ్యా

- ఎడారిని తలపిస్తున్న కాగ్నా నది
- ఉన్న కొద్దిపాటి నీటితో అవరోధాలు
- తాగునీరు కలుషితమవుతుందని స్థానికుల అభ్యంతరం
- రేపేటి నుంచే నిమజ్జనం షురూ..



కోకట్ కాగ్నా నదిలో నీరు నిలిచేందుకు గుంత తీస్తున్న దృశ్యం



యాలాల: కాగ్నా నదిలో మంచినీటిని సరఫరా చేసే బావి



కాగ్నా నది నుంచి తీసిన గుంత

యాలాల(తాండూరు):

వినాయక నిమజ్జన ఏర్పాట్లకు నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. గత ఏడాది కూడా నిమజ్జనానికి నీటి ఇబ్బందులు ఏర్పడ్డాయి. అప్పట్లో నీటి నిల్వ కోసం కాగ్నా నదిలో దిగువ ప్రాంతంలో నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేశారు. ఎగువన ఉన్న కోటపల్లి ప్రాజెక్టు నుంచి కొంతమేర నీటిని విడుదల చేయడంతో ఇబ్బందులు తప్పాయి. అయితే ఈసారి నదిలో నీటి కష్టాలు కనిపిస్తున్నాయి. ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో నదిలో నీళ్లు లేవు. దీంతో మంగళవారం నుంచి జరిగే నిమజ్జన ప్రక్రియకు ఇబ్బందులు తప్పడం లేదు.

కోకట్‌లో నిమజ్జనం వద్దు!

తాండూరు పట్టణంలో వెలిసిన వినాయకులను ప్రతి ఏడాది కోకట్ కాగ్నా నదిలో నిమజ్జనం చేస్తుంటారు. తాండూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు సుమారు 250 నుంచి 300 వరకు ఉంటాయి. అయితే కాగ్నా నదిలో నిమజ్జనం చేయడంతో గ్రామానికి సరఫరా అయ్యే తాగునీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. దీనికితోడు నిమజ్జన అనంతరం నదిలో ఉండిపోయే విగ్రహాల తొలగింపు ప్రక్రియకు ఇబ్బందులు తప్పడం లేదని గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. దీనికితోడు 20 రోజుల క్రితం మిషన్ భగీరథలో భాగంగా కాగ్నా నది నుంచి తీసిన గుంత కారణంగా తాగునీటిలో వస్తున్న దుర్వాసన వచ్చి నీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీంతో గత 15 రోజులుగా తాగునీటిని ప్రతి ఒక్కరు వాటర్ క్యాన్‌లను కొనుగోలు చేసి తాగుతున్నామని అంటున్నారు.

తప్పని తిప్పలు!

మిషన్ భగీరథలో భాగంగా కోకట్ కాగ్నానది నుంచి తీసిన గుంతలు, పైపులతో నిమజ్జన కార్యక్రమానికి తిప్పలు తప్పేలా కనిపించడం లేదు. కోకట్ కాగ్నా బ్రిడ్జి నుంచి రాఘవపూర్ మార్గంలో గుంతల్లోంచి తీసిన మట్టి రోడ్డుపై వేశారు. నదిలోంచి పైపులను వేసేందుకు ఒకదానికొకటి వెల్డింగ్ ద్వారా జోడించి బ్రిడ్జిపైనే ఏర్పాటు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి ఒక రోజు మాత్రమే సమయం ఉండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశాలున్నాయని గ్రామస్తులు అంటున్నారు.

అందరి దృష్టి కోటపల్లి ప్రాజెక్టుపైనే..!



నీరులేక వెలవెలబోతున్న గాజీపూర్ వాగు

పెద్దేముల్: గణనాథుడి నిమజ్జనాలకు నీరు కరువైంది. వాగుల్లో, చెరువుల్లో చుక్క నీరు లేదు. మూడు నెలల నుంచి వర్షాలు లేవు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో సుమారు 200 పైగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు తెలుస్తోంది. గతంలో జూలై, ఆగస్టు నెలల్లోనే వాగులు, వంకలు పొంగి పొర్లేవి. ఈ ఏడాది వాగుల్లో చుక్క నీరు లేదు. దీంతో తాండూరు, బంట్వారం, ధారూరు, వికారాబాద్‌తో పాటు పలు మండలాల భక్తులు కోటపల్లి ప్రాజెక్టుల్లో వినాయకుల నిమజ్జనం చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.



పెద్దేముల్‌లో ఎడారిలా మారిన చెరువు

దద్దుర్లు వస్తున్నాయి..



విగ్రహాల నిమజ్జనం తరువాత నదిలోని నీళ్లని వినియోగించాలంటే ఆందోళనగా ఉంది. పీఓపీతో తయారుచేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడంతో, నది నీళ్లను వాడిన ప్రతిసారి దురదతో కూడిన దద్దుర్లు వస్తున్నాయి. దీనికితోడు పైపుల కోసం తీసిన గుంతల కారణంతో నీళ్లలో దుర్వాసన వస్తుంది. 15 రోజులుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం.

– గోవర్ధన్‌రెడ్డి, కోకట్

గ్రామస్తులంతా వ్యతిరేకిస్తున్నారు



కోకట్ కాగ్నా నదిలో నిమజ్జనాన్ని గ్రామమంతా వ్యతిరేకిస్తున్నా వినడం లేదు. గత ఏడాది ఈ విషయాన్ని గట్టిగా వివరించాం, అయినప్పటికీ పట్టించుకోవడం లేదు. ఇప్పటికే 15 రోజుల నుంచి తాగునీటిలో వస్తున్నా దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. ఈ దుర్వాసన నిమజ్జనం ఫలితంగానే వస్తున్నది.

– విజయలక్ష్మి, కోకట్ సర్పంచ్

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి



కాగ్నా నదిలో నిమజ్జనం కారణంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నిర్వాహకులకు వివరించాం. నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని ఎంచుకోవాలని ముందస్తుగానే చెప్పాం. నిమజ్జనంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.

– శంకర్, ఎంపీటీసీ కోకట్

వికారాబాద్ మినీ FOCUS సాక్షి
సోమవారం ఆగస్టు | 28 | 2017
పేజీ 9

ప్రాజెక్టు విశేషాలు

1,2 దశల ద్వారా హైదరాబాద్‌కు : 2.96
3,4 దశల ద్వారా హైదరాబాద్‌కు : 04
ఘణపూర్ ఆయకట్టుకు : 4.06
నిజాంసాగర్ ప్రాజెక్టుకు : 8.35
ప్రాజెక్టు సామర్థ్యం : 29.91

సింగూరు నుంచి నీటి కేటాయింపులు (టీఎంసీల్లో)

'సింగూరు' సంక్షిప్తంగా..

ఆయకట్టు : 40 వేల ఎకరాలు


ప్రయోజనం పొందే మండలాలు : 4 (పుల్కల్, అందోలు, సదాశివపేట, మునిపల్లి)

44 గ్రామాలకు ప్రయోజనం

కాల్వల పొడవు : 197 కి.మీ.

ఎడమ కాలువ పొడవు : 24.15 కి.మీ

ప్రధాన కాలువ పొడవు : 24.10 కి.మీ



పడావు నేలల్లో..
సింగూరు పరవళ్లు

40 ఏళ్ల తర్వాత.. 40 వేల ఎకరాలకు.. - కాళేశ్వరం ద్వారా మరో 35వేల ఎకరాలకు నీరు

సంగారెడ్డి నుంచి కల్వల మల్లికార్జున్‌రెడ్డి :

ఉమ్మడి మెదక్ జిల్లా మీదుగా 120 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తున్న గోదావరి ఉపనది మంజీరాపై 1976లో 'సింగూరు ప్రాజెక్టు' నిర్మించారు. మంజీర పరీవాహక ప్రాంతంలో నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. నిజాం హయాంలో నిర్మితమైన ఘణపూర్, నిజాంసాగర్ పరిధిలోని ఆయకట్టును స్థిరీకరించడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో ఒకటి. ప్రాజెక్టు పూర్తయినా సాగునీటి కాలువలు తవ్వకుండా.. హైదరాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టు నీటిని వినియోగించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1980 అక్టోబర్ 31న జీఓ 455ను విడుదల చేశారు. అయితే సాగునీరు ఇచ్చే దిశగా అప్పటి ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

వైఎస్ చేతుల మీదుగా..!

సింగూరు నీళ్లను సాగునీటి అవసరాలకు విడుదల చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ఆందోళనలు జరిగాయి. ఎన్నికల హామీలో భాగంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2006 జూన్ 7న రూ.88.99 కోట్ల అంచనాతో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటుగా ఎత్తిపోతలకు రూ.32.68 కోట్లు కలుపుకుని మొత్తంగా 121.67 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తొలి తెలంగాణ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన టి.హరీశ్‌రావు చొరవతో కాలువల పనులు పూర్తి కాగా.. ప్రస్తుతం గేట్ల మరమ్మతు పనులు పూర్తి కావొచ్చాయి.

తొలిసారిగా పంట పొలాలకు...

ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి గత ఏడాది యాసంగిలో కాలువలు, చెరువుల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది కూడా నాలుగు మండలాల్లోని 44 గ్రామాల పరిధిలో 40వేల ఆయకట్టుకు నీరు అందించడం లక్ష్యంగా నీటిని విడుదల చేశారు. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయల సాగుతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది. ఉపాధి వేటలో హైదరాబాద్ వలస వెళ్లిన కుటుంబాలు తిరిగొస్తున్నాయి. సింగూరు జలాశయంలో గతేడాది 59.06లక్షల చేప పిల్లలను వదిలారు.



'సింగూరు' ప్రత్యేకత

గోదావరికి ఉపనది అయిన మంజీరా నదిపై పుల్కల్ మండలం సింగూరు వద్ద 29.91 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 1976లో ఈ ప్రాజెక్టు నిర్మించారు. రూ.29.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పూర్తయ్యే నాటికి రూ.130 కోట్లకు చేరింది. ఎర్త్‌డ్యాం, స్పిల్‌వే, పవర్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత.. 1999లో తొలిసారిగా ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. ఆ తర్వాత మంజీరాపై పుల్కుర్తి, సింగూరు వద్ద వంతెనలు నిర్మించారు. ఎర్త్‌డ్యాం మొత్తం పొడవు 7.11 కి.మీ.. గేట్లకు ఎడమవైపున 3.993 కిలోమీటర్లు, కుడివైపున 3.120 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 327 మీటర్ల పొడవున ఉన్న రాతి కట్టడంపై 17 గేట్లను ఏర్పాటు చేశారు.

ఐదేళ్లలో సింగూరు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో (మిలియన్ ఘనపుటడుగుల్లో)

సంవత్సరం	ఇన్‌ఫ్లో	ఔట్‌ఫ్లో
2012-13	6,082	11,639
2013-14	27,516	8,798
2014-15	4,122	87,600
2015-16	2,061	5,854
2016-17	1,05,987	88,798

మూడో విడత హరితహారంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా నాటాల్సిన మొక్కలు 37.90 కోట్లు

22.17 కోట్లు

ఇప్పటివరకు హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో నాటిన మొక్కలు..

"అన్ని జిల్లాల్లో కలిపి ఇంకా 42 శాతం మొక్కలు నాటాలి. వర్షాభావం వల్లే మొక్కలు నాటడంలో జాప్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు.



మూడో 'సారి'.. 58%

అత్యధిక జిల్లాల్లో జోరుతగ్గిన హరితహారం.. ఇప్పటికే 'లక్ష్యం'లో సగమే పూర్తి

సూర్యాపేట నుంచి నాగరాజు కాకోళ్ల :

హరితహారం అనుకున్నంత వేగంగా సాగడం లేదు. మూడో విడత లక్ష్యంలో కేవలం 58 శాతం మాత్రమే పూర్తయింది. ఈ విడతలో అన్ని జిల్లాల్లో 37.90 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో ఇప్పటివరకు 22.17 కోట్ల మొక్కలనే నాటగలిగారు. ఖమ్మం జిల్లాలో లక్ష్యం మేర మొక్కలు నాటగా సంగారెడ్డి జిల్లా హరితహారంలో బాగా వెనుకబడి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 24 శాతం మేర ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. మొత్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. అటవీ ప్రాంతంలో 100 కోట్ల మొక్కలు, మరో 130 కోట్ల మొక్కలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాటాలని నిర్ణయించారు. మొదటి విడతలో 15.86 కోట్లు, రెండో విడతలో 31.67 కోట్ల మొక్కలను నాటారు.

లక్ష్యంలో 50 శాతమే..

సూర్యాపేట, మహబూబాబాద్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, సిద్దిపేట, వనపర్తి, మహబూబ్‌నగర్, మెదక్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, గద్వాల, సంగారెడ్డి జిల్లాల్లో ఇచ్చిన లక్ష్యంలో 50 శాతంలోపు మొక్కలు మాత్రమే నాటారు.


ఇంకా 15 కోట్ల మొక్కలు

ఇంకా 42 శాతం మొక్కలు.. అంటే 15.73 కోట్ల మొక్కలు నాటాల్సి ఉంది. సెప్టెంబర్ వరకు వర్షాకాలం పూర్తవుతుంది. అప్పటిలోగా మిగతా 15.73 కోట్ల మొక్కలు నాటడంలో అధికార యంత్రాంగం సఫలం అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.

"వర్షాభావం కారణంగా డిసెంబర్ మాసాంతం వరకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.


హరితహారంలో ఖమ్మం జిల్లా తర్వాత జనగామ, ఆదిలాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

హరితహారం కార్యక్రమం ముందుకు సాగకపోవడానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణంగా తెలుస్తోంది. రెండో విడతలో నాటిన చాలా వరకు మొక్కలు పరిరక్షణ లేక ఎండిపోయిన విషయం తెలిసిందే."



58% — మూడో విడతలో ఇప్పటివరకు నాటిన మొక్కల శాతం

42% — మొత్తం 31 జిల్లాల్లో నాటాల్సిన మొక్కల శాతం



ఖమ్మం: లక్ష్యం 1.85 కోట్లు, నాటినవి 1.85 కోట్లు

సంగారెడ్డి: లక్ష్యం 2 కోట్లు, నాటినవి 1.18 కోట్లు

13 — 50 శాతం లోపు మొక్కలు నాటిన జిల్లాలు రాష్ట్రంలో 13 ఉన్నాయి.

17 — రాష్ట్రంలో 17 జిల్లాల్లో 50 శాతానికిపైగా మొక్కలు నాటారు.

హరితహారంలో వెనుకబడిన కొన్ని జిల్లాలు..

జిల్లా	లక్ష్యం	నాటినవి (లక్షల్లో)
సిద్దిపేట	200.00	78.29
వనపర్తి	80.00	41.10
మహబూబ్‌నగర్	200.00	59.77
మెదక్	130.00	70.94
వికారాబాద్	125.00	45.82
నిర్మల్	100.00	33.12
భూపాలపల్లి	115.00	72.40
గద్వాల	80.00	53.47

ప్రయోగం సరే.. అమలేదీ?

- జిల్లాలో పరిశీలనాత్మకంగా టీకాస్ ప్రయోగం
- రైలు ప్రమాదాల నివారణకు ఉపయోగకరం
- విజయవంతమైనా అమలుచేయని అధికారులు



మంతట్టి రైల్వే స్టేషన్‌లో టాకాస్ ప్రయోగం (ఫైల్)



నవాంధ్గీలో మిషన్‌ను పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు



రైలు ఇంజిన్‌లో టీకాస్ మిషన్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డీఎస్‌ఓ డైరెక్టర్ జనరల్ రాంచంద్రన్,ఇతర అధికారులు (ఫైల్)



రైలు పట్టాల మధ్యలో రేడియో ఫ్రీక్వేన్సీ (ఆర్‌ఎఫ్) టాగ్

తాండూరు: ప్రమాదాల నివారణకు రైల్వే శాఖ ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీకాస్ అమలులో నత్తనడక సాగుతోంది. రైళ్లు ఢీకొనకుండా రైల్వే వ్యవస్థకు అనుగుణంగా రూపొందించిన టీకాస్ ఈ ఏడాదే అమల్లోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రెండేళ్ల క్రితమే రైల్వే శాఖ అధికారులు ప్రకటించారు.

మూడు జంక్షన్‌ల మధ్య ప్రయోగాలు

యూరప్ దేశాల్లో అమల్లో ఉన్న సాంకేతిక పరిజ్ఞానానికి మించి రైల్వే పరిశోధన సంస్థ (ఆర్‌డీఎస్‌ఓ)రూపొందించిన డిజైన్‌తో కర్నెక్స్, మేధా, హెచ్‌బీఎల్ కంపెనీల ఆధ్వర్యంలో 2012 నుంచి సుమారు రూ.40 కోట్ల వ్యయంతో వికారాబాద్‌- వాడీ, వికారాబాద్‌-బీదర్, వికారాబాద్‌-లింగంపల్లి జంక్షన్ల మధ్య రైళ్లు ఢీకొని ప్రమాదాలు జరగకుండా వివిధ అంశాల్లో చేసిన దాదాపు 31 టీకాస్ ప్రయోగాలు విజయవంతమయ్యాయని ఉన్నతాధికారులు ప్రకటించారు. 2012–14 జనవరి వరకు వివిధ దశల్లో టీకాస్ ప్రయోగాలు చేపట్టారు.

కర్ణాటక సరిహద్దులో ప్రయోగాలు

తాండూరు–బషీరాబాద్ రైల్వేస్టేషన్ల మధ్య ఉన్న కర్ణాటక సరిహద్దులోని మంతట్టి, నవాంధ్గీ రైల్వేస్టేషన్లల్లో చేసిన టీకాస్ ప్రయోగాలను ఇటీవల రైల్వే ఉన్నతాధికారులు, బోర్డు చైర్మన్, సభ్యులు పరిశీలించి సంతప్తి వ్యక్తంచేశారు.

అధునాతన ఫీచర్స్‌తో..

ఎదురెదురుగా ఒకే ట్రాక్‌పై రైళ్లు.. ఒక ట్రాక్‌పై ఆగి ఉన్న రైలును వెనుక నుంచి మరో రైలు ఢీకొని ప్రమాదాలు సంభవించకుండా టీకాస్ నివారిస్తుంది. దాంతోపాటు రైలు డీరేల్‌మెంట్ (రైలు పట్టాలు తప్పినప్పుడు) ప్రమాదం జరిగిన విషయాన్ని ఆ రైల్వే మార్గంలో రాకపోకలు సాగించే ఇతర రైళ్ల డ్రైవర్లకు సమాచారాన్ని అందజేసి అప్రమత్తం చేయడం టీకాస్ ప్రత్యేకత. పొగమంచు, పొగ తదితర కారణాల రీత్యా ఎదురుగా ఎరుపు, ఆకుపచ్చ, పసుపు సిగ్నల్ ఇండికేటర్లు కనిపించకపోయినా టీకాస్ డ్రైవర్‌ను అలర్ట్ చేస్తుంది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహారించకపోయినప్పటికీ టీకాస్ స్వయంగా రైలును నిర్ధేశించిన దూరంలో ఆటోమెటిక్‌గా బ్రేక్‌లు వేసి ఆపేస్తుంది. ఇలా ఎన్నో ఫీచర్స్‌తో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో టీకాస్‌ను రూపొందించారు.

బ్లాక్‌బాక్స్ తరహాలో టీకాస్ బాక్స్

రైలు ఇంజిన్‌లో ఏర్పాటుచేసే టీకాస్ బాక్స్ విమానాల్లో ఉపయోగించే బ్లాక్ బాక్స్ తరహాలో తయారుచేశారు. రైలు ప్రమాదానికి గురైనా అందులోని టీకాస్ బాక్స్ దెబ్బ తినకుండా పనిచేస్తూ, ఆ మార్గంలో వచ్చే ఇతర రైళ్లు ప్రమాదానికి గురికాకుండా డ్రైవర్లను అప్రమత్తం చేస్తుంది. రైల్వే లెవల్ క్రాసింగ్ (గేట్)లు, అవి మోడల్ గేట్‌లు ఎంత దూరంలో ఉన్నాయనే విషయాన్ని టీకాస్ గుర్తించి డ్రైవర్‌కు సమాచారం ఇస్తుంది. కాపాలా లేని రైల్వే గేట్ వద్ద హుటర్ రైలు వస్తుండగా ఒక కి.మీ దూరం నుంచే సైరన్ మోగిస్తూ వాహనదారులను అప్రమత్తం చేస్తుంది. వంతెనలు, ట్రాక్ పనులు, మలుపుల వద్ద రైలు వేగాన్ని ఆటోమెటిక్‌గా నియంత్రిస్తుంది. టీకాస్ వ్యవస్థ మొత్తం రేడియో ఫ్రిక్వేన్సీ టాగ్ (ఆర్‌ఎఫ్‌టీఏజీ), రేడియో కమ్యూనికేషన్‌పై పని చేస్తుంది. ఎదురుగా మరో రైలు ఉన్నప్పుడు 200 కి.మీ. రైలు వేగాన్ని కూడా టీకాస్ నియంత్రిస్తుంది. టీకాస్ అమలుతో పొగమంచు అధికంగా ఉండే ఉత్తర భారత దేశంలో రైలు ప్రమాదాల నివారణకు అధికంగా దోహదపడుతుందనే అభిప్రాయం రైల్వే వర్గాల్లో వ్యక్తమవుతోంది.

క్యాప్ సిగ్నల్ వ్యవస్థ..

మంచు, పొగ తదితర కారణాల రీత్యా అప్రోచ్ సిగ్నల్ గురించి ముందుగానే డ్రైవర్‌కు తెలుపుతుంది. రాబోవు సిగ్నల్ ఎరుపు, ఆకుపచ్చ, పసుపు, డబుల్ పసుపు సిగ్నల్ ఎంత దూరంలో ఉందో డ్రైవర్‌కు తెలుపుతుంది. సిగ్నల్ బల్బులు వెలుగకపోయినా, ఎవరైనా ధ్వంసం చేసినా, పొగమంచు కారణంగా సిగ్నల్స్ కనిపించకపోయినా టీకాస్ డ్రైవర్‌ను అప్రమత్తం చేస్తుంది. డ్రైవర్ మిషన్ ఇంటర్‌పేస్ మానిటర్‌లో సిగ్నల్ ఇండికేటర్స్‌ను చూయిస్తుంది. తద్వారా డ్రైవర్ రైలును అపడమో లేదా వెళ్లిపోవడమో చేస్తుంది.

మూవ్‌మెంట్ అథారిటీ ...

డబుల్ ఎల్లో సిగ్నల్స్ దాటిన తరువాత రెడ్ సిగ్నల్ ఎంత దూరంలో ఉందో డ్రైవర్ ఇంటర్‌పేస్ మానిటర్ ద్వారా తెలుపుతుంది.

రేరెండ్ కొలిజన్ సిస్టం..

ఒక ట్రాక్‌పై ఆగి ఉన్న రైలును అదే ట్రాక్‌లో వెనుక నుంచి మరో రైలు ఢీకొనకుండా ప్రమాదాన్ని నివారిస్తుంది. రైల్వే స్టేషన్‌లోని టీకాస్ రైలు పొడవు సహాయంతో డ్రైవర్‌ను అలర్ట్ చేస్తుంది. డ్రైవర్ అప్రమత్తంగా లేకపోతే టీకాస్ రైలు వేగాన్ని ఆటోమెటిక్‌గా 200 మీటర్ల దూరంలోనే రైలును ఆపేస్తుంది ఈ సిస్టం. ఎదురెదురుగా(హెడాన్) రైళ్లు ఢీకొనకుండా 200 మీటర్ల దూరంలో రైలును ఆపుతుంది.

రైల్వేస్టేషన్ టీకాస్..

రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసే టీకాస్ పరికరం స్టేషన్ పరిధిలోని 5 నుంచి 10 కి.మీ పరిధిలో ఏ ట్రాక్‌లో రైలు ఆగి ఉంది. ఏ ట్రాక్‌లో రైలు వస్తుంది. వెళ్తుంది. తదితర సమాచారాన్ని టీకాస్‌కు రేడియో కమ్యూనికేషన్ ద్వారా సమాచారాన్ని అందజేస్తుంది. ఒక వేళ స్టేషన్ మాస్టర్ పొరపాటున ఒకే ట్రాక్‌పై రెండు రైళ్లకు సిగ్నల్ ఇచ్చినా రైలు ఇంజిన్‌లోని టీకాస్, స్టేషన్‌లోని టీకాస్‌లు అనుసంధానమై ఢొకొట్టకుండా ప్రమాదాన్ని నివారిస్తాయి. ప్రతీ రెండు నిమిషాలకొకసారి ఇంజిన్‌లోని టీకాస్, స్టేషన్‌లోని టీకాస్‌లు అనుసంధానమవుతూ రైళ్ల రాకపోకల సమాచారాన్ని అందజేస్తుకుంటాయి. ఇప్పటికే మూడు జంక్షన్ల పరిధిలో స్టేషన్‌లో పని చేస్తున్నాయి.

ఆర్‌ఎఫ్ టాగ్..

రైలు పట్టాల మధ్య రేడియో ఫ్రిక్వెన్సీ టాగ్‌ను ఉంటుంది. ఒక వేళ్ల రైలు డీరెల్‌మెంట్ (పడిపోయినప్పుడు) ఇంజిన్‌లోని టీకాస్ ప్రమాద స్థలి సమాచారాన్ని ఇవ్వడంతోపాటు ఆ మార్గంలో వచ్చే రైళ్ల డ్రై వర్లకు సమాచారాన్ని ఇచ్చి అప్రమత్తం చేస్తూ ప్రమాదం జరుగకుండా ఆపుతుంది. ఈ విధానం ద్వారా రైలు ఎక్కడ ఉందనే సమాచారాన్ని టీకాస్ సేకరించి స్టేషన్‌లోని టీకాస్‌కు సమాచారాన్ని చేరవేస్తుంది.

రేడియో కమ్యూనికేషన్ (యాంటీనా)

రైలు ఇంజిన్‌పై ఈ యాంటీనా ఉంటుంది. దీనిపై నుంచి మరో రైలు ఇంజిన్‌కు లేదా రైల్వే స్టేషన్‌లోని టీకాస్‌కు ఐదు కి.మీ. పరిధిలో ఏ ట్రాక్‌లోనైనా రైళ్ల రాకపోకల సమాచారాన్ని అందిస్తూ డ్రైవర్లను అప్రమత్తం చేస్తుంది. స్టేషన్‌లోని టీకాస్ ద్వారా ఆయా మార్గాల్లోని రైళ్ల రాకపోకల సమాచారాన్ని యాంటీనా సేకరించి సంబంధిత రైళ్ల డ్రైవర్లను అప్రమత్తం చేస్తుంది.

ఘనంగా మదర్ థెరిసా జయంతి



పురస్కార గ్రహీతలకు మదర్ థెరిసా పురస్కారాలను అందజేస్తున్న కొణిజేటి రోశయ్య

తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కే.రోశయ్య

నాంపల్లి: మదర్ థెరిసా 107వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలను హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని నందమూరి తారక రామారావు కళామందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో నిష్ణాతులైన పలువురికి సత్కారం చేశారు. అనంతరం మదర్ థెరిసా చేసిన సేవలను కొణిజేటి రోశయ్య విశ్లేషించారు. థెరిసాను స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవకు పునరంకింతం కావాలని పిలుపునిచ్చారు. అవార్డులు తీసుకున్నవారు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని, దేశానికి, తల్లిదండ్రులకు ఖ్యాతిని తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ... హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఏ కార్యక్రమం చేపట్టినా విలక్షణంగా చేస్తుందన్నారు. మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకొని సమాజ సేవలో భాగమైన వారిని గుర్తించి పురస్కారాలను అందజేయడం ఎంతో సముచితంగా ఉందన్నారు. కార్యక్రమంలో పి.సురేష్, సినీ నటులు జెన్నీ, ప్రముఖ సంఖ్యాశాస్త్ర ప్రావీణ్యులు దైవజ్ఞశర్మ, నిర్వాహకులు చంద్రశేఖర్, హరినాథ్, మోహనకృష్ణ, కృష్ణవేణి, పాయల్‌శర్మ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభంలో డాక్టర్ నిర్మల విశ్వేశ్వరరావు బృందం ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు అలరింపజేశాయి.

సంతలకు రైతుల పంట

- సొంతగా విక్రయాలు
- గిట్టుబాటు అవుతోందంటున్న అన్నదాత



ఎన్కేపల్లి నుంచి కూరగాయలను తీసుకెళ్తున్న రైతులు

మోమిన్‌పేట(వికారాబాద్): తాము పండించిన కూరగాయలను తామే అమ్ముకుంటేనే గిట్టుబాటు అవుతోందని కొంతమంది రైతులు చెబుతున్నారు. తామ పంటను సంతలకు తీసుకెళ్తూ లాభాలు గడిస్తున్నారు. దళారీ వ్యవస్థకు స్వస్థి చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో ప్రతీ పట్టణంలో, గ్రామాల్లో ఒక్కోరోజు సంత జరుగుతోంది. ఆ సంతకు రైతులు పండించిన కూరగాయలు తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. రైతులు తీసుకెళ్తున్న కూరగాయలు తాజాగా ఉండడంతో వినియోగదారులు కూడా వారి వద్దే ఎక్కువగా కొంటున్నారు. మార్కెట్‌కు తీసుకెళ్తే 25 శాతం ఖర్చు పోయి తమ పంటకు గిట్టుబాటు ధర కూడా రావడంలేదని రైతులు పేర్కొంటున్నారు. తక్కువ ధర ఉన్నప్పుడు కూడా తాము అమ్ముకోవడం వల్లనే గిట్టుబాటు అవుతోందని చెబుతున్నారు. ఎక్కువగా సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో వారంలో ఐదు రోజులు సంతలు జరుగుతున్నాయి. ఈ రోజుల్లో రైతులు గ్రామాల నుంచి తాము పండించిన కూరగాయలను తీసుకెళ్లి వారే అమ్ముకుంటు లాభాల బాట పడుతున్నారు. దీంతో ఆర్థికంగా కాస్త బలపడుతున్నామని పలువురు రైతులు చెబుతున్నారు. ఈ సంతల్లో పట్టణాలకు చెందిన మున్సిపల్ సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండలంలోని ఎన్కేపల్లి, మొరంగపల్లి, సయ్యద్‌అల్లిపూర్ గ్రామాల నుంచి రైతులు తమ పంటను (కూరగాయలను) సంతలకు తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. ఒక్క ఎన్కేపల్లి నుంచి సంవత్సరంలో 10 నెలలు రోజుకు టన్ను నుంచి రెండు టన్నుల కూరగాయలు తీసుకెళ్తున్నారు. వంకాయ, చిక్కుడు, టమాట, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, దోస, కాకర తదితర కూరగాయలు అమ్ముతున్నారు.

హరిత ప్రేమికుడు



సుల్తాన్‌పూర్‌లో మొక్కలు నాటుతున్న శేఖర్



హరితహారంపై వినూత్న ప్రచారం

పరిగి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం విషయంలో అధికారులు తూతూమంత్రంగా వ్యవహరిస్తున్న తరుణంలో ఓ యువకుడు మాత్రం మొక్కవోని విశ్వాసంతో ముందుకు సాగుతున్నాడు. మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌కు చెందిన మంగలి శేఖర్ తన బార్బర్ షాప్ చుట్టపక్కల, తమ పొలంలో 50 మొక్కలు నాటాడు. అందులో ఒక్క మొక్క కూడా వాడిపోకుండా కాపాడుతున్నాడు. అంతటితో ఆగకుండా తాను పెంచుతున్న మొక్కల చుట్టూ 'మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం' అంటూ బ్యానర్లు రాయించి ప్రచారం నిర్వహిస్తున్నాడు. ఆదివారం కూడా మరో 10 మొక్కలు నాటాడు.

భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలి

వికారాబాద్ అర్బన్: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జంధ్యాల సుమన్‌బాబు అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సత్యసాయి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, విపరీతమైన స్వేచ్ఛ, భావ ప్రకటనతో కలుషితమైన ప్రస్తుత సమయంలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకుని, పాశ్చాత్య సంస్కృతిని విడనాడాలని పిలుపునిచ్చారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణ పరమాత్ముడి అంశగా.. కలియుగంలో సత్యసాయి బాబా జన్మించారన్నారు. కుల, మతాలకు అతీతంగా సత్యసాయి సేవలు అందించినట్లు తెలిపారు. అనంతరం జ్ఞాన కేంద్రం అధ్యక్షుడు హారతి ద్వారకానాథ్ మాట్లాడుతూ.. జ్ఞానకేంద్రం ఆధ్యాత్మిక చింతనకు, మానవతా విలువలకు ఆదర్శ నిలయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంతో మంది విద్యార్థులకు ఇది తోడ్పాటునందిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో సీవీ పున్నయ్య, బందెప్పగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు పోరాటంపై ఉద్యోగ సంఘాల్లో భిన్న స్వరాలు

కరన్‌కోట్(తాండూరు): కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలనే పోరాటంలో భాగంగా సెప్టెంబర్ 1న టీసీపీఎస్‌ఈఏ ఆధ్వర్యాన జిల్లా కేంద్రాల్లో నిర్వహించే దీక్షలో పాల్గొనాలని ఉద్యోగ సంఘాలన్నీ ఏకాభిప్రాయానికి వచ్చి.. గత వారం ప్రతికలకు ప్రకటలనలు ఇచ్చారు. అయితే సెప్టెంబర్ 1న పాఠశాలల్లోనే నల్లబ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడితే సరిపోతుందని తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ భాగస్వామ్య సంఘాలు నిర్ణయానికి వచ్చాయి. దీనిపై పలు ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వ ఎత్తుగడకు లొంగి ఉద్యమం తార స్థాయిలో ఉన్న వేళ తడిగుడ్డతో గొంతులు కోసే విధానాలు అవలంబిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. లంచ్ హవర్ నిరసనలకు, నల్ల బ్యాడ్జీల నిరసనలకు కాలం చెల్లిందని నిజాయితీ ఉంటే చిత్తశుద్ధితో మూకుమ్మడి సెలువు పెట్టి నిరసన వ్యక్తం చేయాలని పలు సంఘాలు అంటున్నాయి.

నేటి నుంచి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉచిత శిక్షణ

సాక్షి, హైదరాబాద్: యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (నిమ్స్మే)లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఈనెల 28 నుంచి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు ఫ్యాకల్టీ సయ్యద్ ఫకృద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది సెప్టెంబర్ 23 వరకు కొనసాగుతుందన్నారు.

హరితఆహారం!

- అభాసుపాలవుతున్న హరితహారం కార్యక్రమం
- మేకలకు మేతగా ప్రముఖులు నాటిన మొక్కలు
- ఉన్నతాధికారులు, నేతల పేర్లతో వెక్కిరిస్తున్న బోర్డులు



తాండూరు పోలీస్ క్వార్టర్స్‌లో నాటిన మొక్కలను తింటుతున్న మేకలు

తాండూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం తాండూరులో అభాసు పాలవుతోంది. ఇక్కడ ప్రముఖులు నాటిన మొక్కలకే దిక్కు లేకుండా పోయింది. మంత్రి, కలెక్టర్, డీఎఫ్ఓ, మున్సిపల్ చైర్‌పర్సన్ తదిరులు నాటిన మొక్కలకు సరైన రక్షణ చర్యలు కల్పించలేదు. దీంతో పలు మొక్కలు మేకలకు ఆహారంగా మారాయి. దీంతో ప్రముఖుల పేర్లతో మొక్కల వద్ద ఏర్పాటు చేసిన బోర్డులు చూపరులను వెక్కిరిస్తున్నాయి. దీన్నిబట్టి క్షేత్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులకు హరితహారంపై ఉన్న శ్రద్ధ ఎంతో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదని పలువురు అసహనం వ్యక్తంచేస్తున్నారు.

పది రోజులు గడవకుండానే..

పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పీఎస్‌ల పరిధిలో హరితహారం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. మొక్కలు నాటినట్లు ఫొటోలు తీసుకుని ఉన్నతాధికారులకు వాట్సప్ చేసి శభాష్ అనిపించుకున్నారు. కానీ నాటిన మొక్కలను సంరక్షించడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం చూపారు. ఫలితంగా విలువైన మొక్కలు జీవాలకు ఆహారంగా మారాయి. ఉత్సాహంగా మొక్కలు నాటిన పోలీసులు వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోకపోవడంతో పదిరోజులు గడవకుండానే అడ్రస్ లేకుండా పోయాయి. తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, కరన్‌కోట్, తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపు 1.5 లక్షల మొక్కలు నాటినట్లు రికార్డులు చెబుతున్నాయి.

పోలీసు శాఖ భేష్..

వాస్తవానికి ప్రభుత్వ శాఖలన్నింటితో పోలిస్తే పోలీసు శాఖ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించారనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు. ఎస్పీ నుంచి హోంగార్డు వరకు చురుగ్గా ఇందులో భాగస్వాములయ్యారు. ప్రతీ స్టేషన్ పరిధిలో విరివిగా మొక్కలు నాటారు. కానీ నాటిన మొక్కలను సంరక్షించడంలో స్థానికుల నుంచి సహకారం లభించకపోవడంతో నాటిన మొక్కలు నిరుపయోగంగా మారుతున్నాయి.



మంత్రి నాటిన మొక్క వద్ద బోర్డు, కలెక్టర్ నాటిన మొక్క ఏదీ..



ప్రజాప్రతినిధులు, అధికారుల పేర్లతో మిగిలిన బోర్డులు

మంత్రి నాటిన మొక్కకే భద్రత కరువు..

తాండూరు పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో గత నెల 26న రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, ఎస్పీ అన్నపూర్ణతో పాటు పలువురు ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు పోలీసుశాఖ చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా సూమారు 100 మొక్కలను నాటారు. అమాత్యులు, అధికారులు, నాటిన మొక్కల వద్ద వారి పేర్లుతో కూడిన బోర్డులను రాసిపెట్టారు. మొక్కలు నాటిన ప్రాంతంలో కొంత వరకు ముళ్ల కంచె ఏర్పాటు చేశారు. మొక్కలకు పూర్తి భద్రత ఏర్పాటు చేయక పోవడంతో వీరు నాటిన మొక్కలను మేకలు తినేశాయి. కొన్ని మొక్కలు పూర్తిగా ఎండిపోయాయి.

మొక్కలను సంరక్షిస్తాం..

ఈ విషయమై ఎస్ఐ నాగార్జునను అడగగా పోలీస్ క్వాటర్స్ ఆవరణలో నాటిన మొక్కలను సంరక్షించేలా చర్యలు చేపడుతామన్నారు. నాటిన మొక్కలకు రక్షణ చర్యలు ఏర్పాటు చేశామని తెలిపారు. అయితే మొక్కలను మేకలు తినేశాయన్న విషయం తన దృష్టికి రాలేదని చెప్పారు. ప్రతీ మొక్కను జాగ్రత్తగా కాపాడుతామని స్పష్టంచేశారు.

పాత పింఛన్ పునరుద్ధరణకు పోరాడుతాం

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్

పరిగి: కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానం రూపుమాపి పాత పింఛన్ విధానం పునరుద్ధరణ పీఆర్టీయూకే సాధ్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్ పేర్కొన్నారు. పరిగిలోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భాషా పండితులకు పదోన్నతుల విషయమై ఇప్పటికే ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో సర్వీస్ రూల్స్ అమలు జరిగిన వెంటనే భాషా పండితులు పదోన్నతులు పొందుతారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయ పరిమితిని పెంచడంతో పాటు పీఆర్సీని సకాలంలో అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు, పోరాటాల ద్వారా అనేక సమస్యలు తాము పరిష్కరించామని గుర్తు చేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్, భాషా పండితుల పదోన్నతులు, మహిళలకు చైల్డ్ కేర్ లీవ్‌లు, ప్రతినెలా ఇంక్రిమెంట్లు తదితర ఎన్నో సమస్యలు తమ పోరాటాల ఫలితంగానే పరిష్కారమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వెంకటయ్య, టి.వెంకటయ్య, అమర్‌నాథ్, రామాంజనేయులు, ఎంఈఓ అంజిలయ్య, నాయకులు విజయ్‌కుమార్, వీరేశం, శ్రీశైలం, ఉస్మాన్, సంజీవ్, కిష్టయ్య, బాలకృష్ణారెడ్డి, నారాయణ, శ్రీనివాస్, శివరామ్, శ్రీరాములు పాల్గొన్నారు.

'ప్రత్యక్ష పోరాటానికి జేఏసీ సిద్ధం'

వికారాబాద్ అర్బన్:

ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పోరాటం చేసేందుకు జేఏసీ సిద్ధమవుతోందని విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు కల్కోడ నర్సింహులు అన్నారు. స్థానిక అతిథిగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేంలో ఆయన మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ప్రజలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశపాలనను ఎండగట్టే ఉద్దేశంతో జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో రెండు రోజుల పాటు జేఏసీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రజలను చైతన్యం చేసేందుకు జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రను ప్రారంభించేందుకు జేఏసీ నాయకులు నిర్ణయించినట్లు తెలిపారు. ఉద్యమాల ద్వారా 2019 నాటికి ప్రజలను చైతన్యం చేయడమే జేఏసీ ప్రధాన ఉద్దేశమన్నారు. ఉద్యమాలకు వేదికగా ఉన్న ఇందిరాచౌక్‌ను తరలించడంపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనేక మంది జాతీయ స్థాయి నాయకులను కలిసి, ధర్నా చౌక్ ఎత్తివేతపై వివరించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో జేఏసీ ఉద్యమాలతో మరింత ముందుకు పోతుందన్నారు.

రేపు మెగా జాబ్‌మేళా

సాక్షి, హైదరాబాద్: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో నగర పోలీస్ విభాగం ఈ నెల 29న మల్లేపల్లిలోని అన్వర్ ఉలూం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహించనుందని హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ మధుకరస్వామి తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జాబ్ మేళా కొనసాగుతుంది. పశ్చిమ మండలం పరిధిలోని అఫ్జల్‌సాగర్, మాన్గార్‌బస్తీ, గుఫానగర్, మంగళ్‌హాట్, ధూల్‌పేట తదితర ప్రాంతాల నిరుద్యోగులు ఈ మెగా జాబ్‌మేళాకు హాజరుకావచ్చు. సుమారు 60 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని, 3 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. మేళాలో పాల్గొనేవారు నేరుగా అన్వర్ ఉలూం కళాశాలకు చేరుకోవచ్చు. ఇతర వివరాలకు హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో లేదా 9490616592లో సంప్రదించవచ్చు.



వెండితెర



నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
జయ జానకి నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30



కంచె కోసం కంప తరలింపు

ధారూరు: పశువులు, మేకలు, గొర్రెలు పంటల పొలాల్లో దూరి మేయడం గ్రామీన ప్రాంతాల్లో సహజం. ఈ కంపను రైతులు గతంలో పశువులతో తీసుకొచ్చేవారు. పశువులు తగ్గిపోవడంతో కంపను అడవి నుంచి ట్రాక్టర్లకు కట్టి కంపను తీసుకొచ్చి పొలం చుట్టూ నాటుతున్నారు. ఖర్చుతో కూడుకున్న పని అయినా పంటను కాపడుకునేందుకు ఇలా ట్రాక్టర్‌పై రైతులు కంపను తీసుకెళ్లడం సాక్షి ఆదివారం క్లిక్ అనిపించింది.

చిన్న వర్షానికే చిత్తడి

- బురదమయంగా మారిన రోడ్లతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు



మధు కాలనీలో బురదమయంగా మారిన రోడ్డు



కాలనీలోకి వెళ్లే రోడ్డు

వికారాబాద్ అర్బన్: పట్టణంలోని మధు కాలనీలో రోడ్లన్నీ దుర్భరంగా మారాయి. చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారి వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కాలనీలోని రోడ్లన్నీ బురదమయంగా మారాయి. కాలనీలోకి వెళ్లేందుకు మిషన్ స్కూల్ నుంచి ఒక రోడ్డు, ఎక్సైజ్ కార్యాలయం పక్క నుంచి మరో రోడ్డు ఉంది. వర్షానికి ఈ రెండు రోడ్లు చిత్తడిగా మారాయి. రోడ్ల పరిస్థితి చూసి కాలనీవాసులు బయటకు రావాలంటే ఇబ్బంది పడుతున్నారు. కాలనీలో చాలా చోట్ల వీధి దీపాలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కాలనీలో నాలుగు చోట్ల వినాయక మండపాలను ఏర్పాటుచేశారు. నిమజ్జనం సమయంలో ఊరేగింపు ఎలా తీసుకురావాలో కాలనీవాసులకు తోచడంలేదు. రోడ్లపై నల్ల మట్టి వేయాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్లపై కంకర, మట్టి పోసి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించాలని కోరుతున్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు



మాట్లాడుతున్న సర్పంచ్ మొగులయ్య

బంట్వారం: మండలంలోని తొర్మామిడి శ్రీవర సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొగులయ్య మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. ప్రతిఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. డబ్బు ఎంతగా సంపాదించిన మానసిక ప్రశాంతత లేకుంటే భవిష్యత్ ప్రశార్థకమేనన్నారు. ఆపదలో ఉన్న వారికి తోచిన సాయం అందించాలన్నారు. ముగ్గులు, డ్యాన్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రకటించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బల్వంత్ రెడ్డి, పంది వెంకటయ్య, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే మూలస్తంభాలు

- ప్రభుత్వ పథకాలు పేదలకు చేరాలి
- ఎమ్మెల్యే కాలె యాదయ్య



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట: టీఆర్ఎస్‌కు కార్యకర్తలు మూల స్తంభాల్లాంటి వారని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని మాదిరెడ్డిపల్లికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త కుమ్మరి మల్లేశం గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతనికి ఉన్న టీఆర్ఎస్ బీమాతో రూ.2 లక్షల ప్రీమియం చెక్కును ఎమ్మెల్యే ఆదివారం మృతుని కుటుంబీకులకు అందజేశారు. ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగి కార్యకర్తలు మృతి చెందితే వారి కుటంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతోనే కేసీఆర్ కార్యకర్తలకు బీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేస్తోందన్నారు. మార్కెట్‌లో దళారీ వ్యవస్థను రూపుమాపడానికి ఈనామ్ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ ఫలాలు పేదలకు చేర్చడమే లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాండురంగారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి, సర్పంచ్ ఈశ్వరమ్మ, టీఆర్ఎస్ నాయకులు ఖదీర్, శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

సీపీఎస్ రద్దుకు తపస్ మద్దతు

వికారాబాద్ అర్బన్: సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవులకు తపస్ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశం, అంజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2004 తరువాత నియమింపబడ్డ ఉద్యోగులకు సీపీఎస్ విధానం గుదిబండగా మారినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి ప్రభుత్వానికి సేవలు చేసినా పదవి విరమణ తరువాత భద్రత లేకుండా పోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని ఎత్తివేసి పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని కోరారు. లేని ఎడల ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆందోళన మరింత తీవ్రమవుతుందని హెచ్చరించారు.

ఎస్సీ కార్పొరేషన్‌కు 480 దరఖాస్తులు

మోమిన్‌పేట: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణ పొందేందుకు 480 దరఖాస్తులు వచ్చాయి. మండల కార్యాలయంలో 26వ తేదీ నాటికి 480మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. 2017–18లో ఎస్సీ కార్పొరేషన్ కింద 55 మందికి రుణం ఇచ్చేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరుచేసింది. జనాభా ప్రాతిపదికన ఒక్కో గ్రామానికి మూడు కంటే ఎక్కువగా లబ్ధిదారులను ఎంపిక చేసే అవకాశంలేదు. ఒక్కో యూనిట్‌కు 9 దరఖాస్తుల చొప్పున వచ్చాయి. ఎక్కువగా మోమిన్‌పేటలో 90, కేసారంలో 80 దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ పోటీ ఎక్కువగానే ఉంది. వచ్చే వారంలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని ఎంపీడీఓ శైలజరెడ్డి తెలిపారు. లబ్ధిదారులను పారదర్శకంగా, లాటరీ ద్వారా ఎంపిక చేస్తామన్నారు.

ఇంటర్వ్యూ

టి.స్వామి
వినాయక మంటపాల నిర్వహణ
డీఎస్పీ, వికారాబాద్ డివిజన్



ప్రశ్న: వికారాబాద్ డివిజన్‌లో ఎన్ని వినాయక మండపాలున్నాయి?
జవాబు: వికారాబాద్‌లో 217, మోమిన్‌పేటలో 106, నవాబుపేటలో 131, ధారూరులో 60, మర్పల్లిలో 85, బంట్వారంలో 62, కోట్‌పల్లిలో 80 వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు.
ప్రశ్న: డీజేకు అనుమతి ఉందా?
జవాబు: ఎట్టి పరిస్థితిలోనూ డీజేకు అనుమతిలేదు. మంటపాల వద్దకూడా ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకే సౌండు సిస్టం పెట్టాలి.
ప్రశ్న: మంటపాల వద్ద ఎలాంటి భద్రతలు తీసుకుంటున్నారు?
జవాబు: వికారాబాద్‌లో నాలుగు, ఐదు మంటపాలకు ఒక్కో టీంను ఏర్పాటుచేశాం. ఇప్పటికే రెండు పెట్రోలింగ్ వాహనాలు, నాలుగు బ్లూఫోర్స్ బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. పట్టణంలో ప్రత్యేకంగా ఆరు పికెటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశాం.
ప్రశ్న: నిర్వాహకులకు ఎలాంటి సూచనలు చేస్తున్నారు?
జవాబు: నాణ్యమైన వైర్లతో విద్యుత్ కలెక్షన్లు ఇవ్వాలి. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలి. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
ప్రశ్న: నిమజ్జనానికి ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?
జవాబు: నిమజ్జనానికి 100 మంది శిక్షణ సిబ్బంది, మహిళా పీఎస్, ప్రత్యేక సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం.
ప్రశ్న: వికారాబాద్‌లో నిమజ్జనం ఎక్కడ చేస్తున్నారు?
జవాబు: ఈ ఏడాది ఎబ్బనూరు చెరువులో అన్ని వినాయకులను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఆయా మండలాలు, గ్రామాల్లో జరిగే నిమజ్జనం ఆయా స్థానిక చెరువుల్లో చేస్తారు. చెరువుల్లోకి చిన్న పిల్లలు వెళ్లకుండా జాగ్రత్త పడాలి.

– అనంతగిరి:

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
1) మన్నార్ సింధుశాఖ
2) చిలకా సరస్సు
3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
4) గోదావరి డెల్టా

2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) ఫిరం దీవులు - కథియవార్ తీరం
2) నౌరా దీవులు - కచ్ తీరం
3) ఆలియా బెట్ దీవులు - నర్మద, తపతి ముఖద్వారం
4) ఎలిఫెంటా - కొచ్చిన్ తీరం

3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
3) పులికాట్ సరస్సు
4) మన్నార్ సింధుశాఖ

4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
ii) సాగర్ b) కథియవార్ తీరం
iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
iv) బైసాలా d) గంగాడెల్టా
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-d, iii-a, iv-b
3) i-b, ii-d, iii-a, iv-c
4) i-c, ii-a, iii-d, iv-b

5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) కేరళ
3) గుజరాత్ 4) ఒడిశా

6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) మహారాష్ట్ర 4) కర్ణాటక

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి

8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి

9. కింది వాటిలో సరికానిది ఏది?
1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి

10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
1) గంగా 2) కృష్ణా
3) సింధూ 4) బ్రహ్మపుత్ర

11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
2) తమిళనాడుకు తూర్పు వైపు
3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
4) ముంబైకి దక్షిణం వైపు

12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
3) కోకస్ జలమార్గం
4) సెయింట్ జార్జెస్ జలమార్గం

13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) అండమాన్ 2) నికోబార్
3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ

14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
1) ఎలిఫెంటా 2) నికోబార్
3) రామేశ్వరం 4) సాల్సెట్టి

15. కింది వాటిలో సరైంది ఏది?
1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి - పిట్లీ

16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
1) భారత్, పాకిస్తాన్
2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, మయన్మార్

17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
1) నర్మద 2) తపతి
3) కృష్ణా 4) ఇంద్రావతి

18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) పైకారా జలపాతం - కావేరి నది
2) కుంతాల జలపాతం - కడెం నది
3) డుడుమా జలపాతం - వంశధార నది
4) చిత్రకూట్ జలపాతం - ఇంద్రావతి నది

19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
1) మహానది 2) కావేరి
3) కృష్ణా 4) నర్మద

20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
జలపాతం నదులు
i) జోగ్ a) సువర్ణరేఖ
ii) యెన్నా b) కావేరి
iii) శివసముద్రం c) కృష్ణా
iv) హుంద్రు d) శరావతి
1) i-d, ii-a, iii-b, iv-c
2) i-d, ii-c, iii-b, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-b, ii-a, iii-d, iv-c

21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మధ్యప్రదేశ్ 2) బిహార్
3) జార్ఖండ్ 4) కర్ణాటక

22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
1) ధువన్‌ధార - మధ్యప్రదేశ్
2) శివసముద్రం - పశ్చిమ బెంగాల్
3) జొరసొప్పా - కర్ణాటక
4) చిత్రకూట్ - చత్తీస్‌గఢ్

23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) మహారాష్ట్ర





24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్
2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
4) కర్ణాటక

25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) మహారాష్ట్ర 4) కేరళ

26. కింది వాటిలో సరికానిది ఏది?
1) మెరీనా బీచ్ - తమిళనాడు
2) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
3) కోవలం బీచ్ - మహారాష్ట్ర
4) గంగాసాగర్ బీచ్ - పశ్చిమ బెంగాల్

27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
i) అర్జున a) కేరళ
ii) చెరాయ్ b) గోవా
iii) శంకరపూర్ c) గుజరాత్
iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-d, ii-a, iii-b, iv-c
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-b, ii-a, iii-d, iv-c

28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) గోవా
3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక

29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) అండమాన్ దీవులు
2) నికోబార్ దీవులు
3) లక్షదీవులు 4) మాల్దీవులు

31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
1) గంగా డెల్టా 2) లక్షదీవులు
3) అండమాన్ దీవులు
4) ముంబైకి దక్షిణంగా

32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
1) తమిళనాడు 2) కేరళ
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు

34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
3) మలబార్ తీరం
4) కోరమాండల్ తీరం

35. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కెనరాతీరం - కర్ణాటక
2) మలబార్ తీరం - కేరళ
3) ఉత్కల్‌తీరం - పశ్చిమ బెంగాల్
4) సర్కార్‌తీరం - ఆంధ్రప్రదేశ్

36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) గోవా 4) తమిళనాడు

37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) తమిళనాడు 4) పుదుచ్చేరి

38. కింది వాటిలో సరైన జత ఏది?
1) కళింగ తీరం - ఒడిశా
2) కోరమాండల్ తీరం - తమిళనాడు
3) రాణా ఆఫ్ కచ్ తీరం - గుజరాత్
4) పైవన్నీ సరైనవే

39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు

40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
1) 8 2) 9 3) 10 4) 11

41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) గుజరాత్

42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) కర్ణాటక 2) కేరళ
3) గోవా 4) పశ్చిమ బెంగాల్

43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ

44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) తమిళనాడు
3) కేరళ 4) గోవా

45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
3) జైపూర్ 4) అజ్మీర్

46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
1) సాంబర్ 2) దాల్
3) లూనార్ 4) ఊలార్

47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
1) సాంబార్ 2) చిలకా
3) పులికాట్ 4) పుష్కర్

48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
1) రాస్ 2) సుహేళి
3) పిట్లీ 4) మినికాయ్

49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
1) భారత్, మయన్మార్
2) భారత్, మాల్దీవులు
3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, శ్రీలంక

50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
1) 12 నాటికల్ మైళ్లు
2) 120 నాటికల్ మైళ్లు
3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.

51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
1) ఉత్తర అండమాన్ దీవులు
2) లిటిల్ అండమాన్ దీవులు
3) గ్రేట్ నికోబార్ దీవులు
4) లక్షదీవులు

52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
1) ఉత్తర అండమాన్
2) మధ్య అండమాన్
3) దక్షిణ అండమాన్
4) కార్ నికోబార్

53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
3) దక్షిణ అండమాన్
4) మధ్య అండమాన్

54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy

Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181 d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442 d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294 d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183 b) 177 c) 185 d) 187 e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185 d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.

a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$

8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$


IBPS RRB Special
Quantitative Aptitude

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820 c) 815 d) 860 e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82% c) 24.28% d) 34.28% e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33% c) 16.66% d) 24.68% e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. 8.6 × 4.5 × 30.2 = ?
a) 1168.74 b) 1248.24 c) 1186.74 d) 1824.14 e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13}$ = ?
a) 12442 b) 18462 c) 19628 d) 17442 e) None of these

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ?
a) 26421 b) 15211 c) 16611 d) 14211 e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1 c) 145.1 d) 129.1 e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$ d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350\times\frac{60}{100}\times\frac{30}{100} + 350\times\frac{40}{100}\times\frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400\times\frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120\times\frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400\times\frac{65}{100} + 120\times\frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) − 290 = 738 − 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188\times\frac{3}{2} = \frac{1}{2}\times188\times\frac{3}{2} = 47\times3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⟹ 141
∴100% ⟹141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) − (30% of 190 + 40% of 280) = (210 + 140) − (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\%\text{ of }480 + 60\%\text{ of }200 + 75\%\text{ of }120}{3}$
$= \frac{192+120+90}{3} = \frac{402}{3} = 134$ ***Ans: a***

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x+18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y+4)(8y-7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x+5)(6x-7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y+2)(7y-23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm83$
II. $y = \sqrt{7142-253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 − (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x-2)(2x-3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y-7)(7y+3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24}\times100 - \frac{192.4}{13}\times100$ = Rs. 820 ***Ans: b***

13. Required % =
$= \frac{(25+10)-(13+10)}{(25+10)}\times100$
$= \frac{35-23}{35}\times100 = 34.28\%$ ***Ans: d***

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30}\times8}{\frac{264.5}{23}\times14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. Req.% $= \frac{30-25}{25}\times100 = 20\%$ ***Ans: e***

16. 8.6 × 4.5 × 30.2 = 1168.74 ***Ans: a***

17. $\frac{17}{9}\times1638\times\frac{19}{7}\times\frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ? Or, ? = 24067 − 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7+8+2+4)\left(\frac{2}{3}+\frac{7}{9}+\frac{8}{9}+\frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24+28+32+21}{36}\right) = 23\frac{11}{12}$ ***Ans: c***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి





జలవిహారం.. అందాల తీరం

ధారూరు మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు ఆదివారం పర్యాటకులతో కళకళలాడింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన టూరిస్టులు వారాంతాన్ని సరదాగా గడిపారు. ప్రాజెక్టు నీటిలో బోటింగ్, స్విమ్మింగ్ చేస్తూ.. ఎంజాయ్ చేశారు. ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ తమ స్మృతులను కెమెరాలు, సెల్‌ఫోన్‌లలో భద్రపర్చుకున్నారు.

– ధారూరు(వికారాబాద్)



సముద్రం ఒడ్డును తలపిస్తున్న కోట్‌పల్లి ప్రాజెక్టు



తన పెంపుడు కుక్కతో పర్యాటకుడు



నీటి అందాలను వీక్షిస్తున్న పర్యాటకులు



ప్రాజెక్టు ఒడ్డున పచ్చని గడ్డిని మేస్తున్న గొర్రెలు



ప్రాజెక్టు నీటిలో ఎంజాయ్ చేస్తున్న యువతులు

ఎయిర్ బోటింగ్ ట్రయల్ రన్



కోట్‌పల్లి ప్రాజెక్టు నీటిలో ఎయిర్ బోట్‌ను పరిశీలిస్తున్న ఎంపీ



టయల్‌రన్ చేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

కోట్‌పల్లి ప్రాజెక్టులో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఎయిర్ బోటింగ్ (తెరపడవ) ట్రయల్‌రన్ నిర్వహించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కాయకింగ్ బోటింగ్ సంస్థ ప్లాస్టిక్ బోట్లను అందుబాటులో ఉంచి పర్యాటకులకు సేవలు అందిస్తోంది. వీటికి అదనంగా ఎయిర్ బోట్లను ఈ సంస్థ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆదివారం సాయంత్రం ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి ట్రయల్ రన్ చేశారు. బోట్‌పై నీటిలోకి వెళ్లి గాలి వీచే దిశలో బోటింగ్ చేశారు. బోట్‌కు అమర్చిన గాలి తెరను తమకు అనుకూలమైన దిశలోకి మార్చుకునే వీలు ఇందులో ఉంది. దీని పనితీరును ఎంపీ స్వయంగా పరిశీలించారు. పర్యాటకులకు ఆకర్షించేందుకు వీటిని అందుబాటులో తీసుకువస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. త్వరలో 10 ఎయిర్ బోట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. ట్రయల్‌రన్ విజయవంతం అయ్యిందని, కాయకింగ్ బోటింగ్ వారు వీటిని ఆపరేట్ చేస్తారని వారు వివరించారు. ఎంపీ వెంట ప్రోగ్రెసివ్ తెలంగాణ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాములు, జిల్లా టీఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షుడు వడ్ల నందు ఉన్నారు.

– ధారూరు

క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- ఆత్మరక్షణకు కరాటే దోహదం
- ఎమ్మెల్యే సంజీవరావు
- వికారాబాద్‌లో బుడోఖాన్ రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు

వికారాబాద్ అర్బన్:

కేసీఆర్ ప్రభుత్వం క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. స్థానిక సత్య భారతి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బుడోఖాన్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరగడంతో గంటల తరబడి.. ఉన్న చోటనే కుర్చీల్లో కూ ర్చొని పనిచేయాల్సి వస్తోందన్నారు. దీంతో ఎక్కువ శాతం మంది వ్యాధులు, అనారోగ్యం బారిన పడుతున్నార ని తెలిపారు. ప్రతిఒక్కరూ నిత్యం వ్యాయామం, యోగా చేయాలని పిలుపునిచ్చారు. కరాటే అనేది ఒంటికి శక్తిని ఇవ్వడంతో పాటు ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

కరాటే కళను ఎట్టి పరిస్థితిలోనూ దుర్వినియోగం చేయకూడదని సూచించారు. వికారాబాద్ ప్రాంతంలో అనేక మంది కరాటేలో మంచి నైపుణ్యం పొందినవారు ఉన్నారన్నారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన ఘనత వికారాబాద్ కరాటే విద్యార్థులకు ఉండటం గర్వించదగ్గ విషయమని స్పష్టంచేశారు. రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం ఎంతో మంచి పరిణామమని మరిన్ని రాష్ట్ర స్థాయి పోటీలకు వికారాబాద్ వేదిక కావాలన్నారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను అభినందించారు. ఈ క్యాక్రమంలో విద్య, మౌలిక వసతుల కల్పన చైర్మన్ నాగేందర్‌గౌడ్, శుభప్రద్ పటేల్, చాంపియన్ బుడోఖాన్ వ్యవస్థాపకులు ఎండీ సుభాన్, జిల్లా ఆర్గనైజర్ జాంగీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వక్రతుండాయ నమః

మండపాల్లో విశేష పూజలందుకుంటున్న గణనాథులు
ఊరూవాడా పండుగ వాతావరణం.. భక్తుల కోలాహలం

కొడంగల్ : పట్టణంలోని మండపాల్లో గణనాథుడు విశేష పూజలందుకుంటున్నాడు. మూడో రోజు ఆదివారం కలాల్‌వాడలో పూజలు చేశారు. పట్టణంలోని వడ్డర్‌గల్లీ, బాకారంగేరి, గాంధీనగర్, బసవేశ్వర గుడి, అంబేడ్కర్ చౌరస్తా, వినాయక చౌరస్తా, కార్గిల్‌కాలనీ, నగరేశ్వరగుడి, చౌడమ్మగుడి, లాహోటీ కాలనీ, కేశవస్వామి ఆలయంలో మండపాలను ఏర్పాటు చేశారు.

కొడంగల్ రూరల్ : మండల కేంద్రంలోని ఇంద్రనగర్, మండల పరిధిలోని హస్నాబాద్‌లో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఇంద్రనగర్‌లో రుద్రారం సర్పంచ్ దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఎల్లప్ప, కాంగ్రెస్ నాయకులు సుభాష్‌నాయక్, యువజన కాం గ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణం రాజు పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. రాత్రి భక్తులు భజనలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు నర్సిరెడ్డి, పులిందర్‌రెడ్డి, సాయిలు, మల్లేశం, కనకప్ప తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనాలు షురూ

బొంరాస్‌పేట: మండలంలోని దుద్యాల తదితర గ్రామాల్లో ఆదివారం మూడో రోజు వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. దుద్యాలలో నిమజ్జన ఊరేగింపును అడుగుల భజన, సంకీర్తనలతో ఉత్సాహంగా గణనాథుడిని ఊరేగించి చెరువులో నిమజ్జనం చేశారు.


కొడంగల్ : కలాల్‌వాడ చిన్నారుల గణేశ్


కొడంగల్ రూరల్ : ఇంద్రనగర్‌లో పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొడంగల్ : పట్టణంలోని శ్వేతవర్ణ గణపతి


కొడంగల్ : కేశవస్వామి ఆలయంలో భక్తుల పూజలు

నీరులేక నిరుపయోగం



బొంరాస్‌పేట: నాందార్‌పూర్ పంచాయతీ పరిధిలోని మేడిచెట్టుతండాలో గతేడాది నిర్మించిన వాటర్ ట్యాంకు నిరుపయోగంగా ఉంది. ట్యాంకుకు సరఫరా చేసే బోరులో నీరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. బోరువేసి ఉపయోగంలోకి తేవాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94940 18280

గిట్టుబాటు ధర కల్పించాలి


డైరెక్టర్ బస్వరాజు

కొడంగల్ : కంది, పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డీసీసీబీ డైరెక్టర్, హస్నాబాద్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు బస్వరాజు ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితులతో నియోజకవర్గంలో కరువు ఏర్పడిందని తెలిపారు. రైతులకు ఆశించిన స్థాయిలో పంటలు పండకపోవడంతో పూటగడిచే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కంది పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. 2015–16 ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు చాలామందికి కరువు డబ్బులు రాలేదని, వెంటనే చెల్లించాలన్నారు. నవంబర్, డిసెంబర్‌లో కందిపంట దిగుబడి భారీగా వస్తుండడంతో గిట్టుబాటు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.

రెవెన్యూ సిబ్బందికి ఘన సన్మానం



రెవెన్యూ సిబ్బందిని సన్మానిస్తున్న పార్టీల నాయకులు

కొడంగల్ రూరల్ : బదిలీపై వెళ్తున్న రెవెన్యూ సిబ్బందిని వివిధ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని అంగడిరాయిచూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆర్‌ఐ ఆనంద్, వీఆర్‌ఓలు సాయిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, విశ్రాంత వీఆర్‌ఓ నారాయణరెడ్డిలను ఆదివారం అంగడిరాయిచూర్, లక్ష్మీపల్లి, సంఘాయిపల్లి తదితర గ్రామస్తు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. వారి సేవలను గుర్తుచేసుకొని అభినందించారు.

డ్రైవర్లకు డిజిటల్ గుర్తింపు కార్డుల అందజేత

బషీరాబాద్: మండలంలోని ప్రైవేటు వాహనాల డ్రైవర్లకు ఓ స్వచ్ఛంద సంస్థ జారీ చేసిన డిజిటల్ గుర్తింపు కార్డులను ఎస్‌ఐ షర్ఫొద్దీన్ ఆదివారం అందజేశారు. మండలంలో ఆటోలు, జీపులు, లారీల డ్రైవర్లకు డిజిటల్ గుర్తింపు కార్డులు వచ్చాయని, ఆదివారం 150 మందికి వీటిని డ్రైవర్లకు ఇచ్చినట్లు చెప్పారు.

నేడు 'చీరల పంపిణీ'పై అవగాహన సమావేశం

కొడంగల్ రూరల్ : కొడంగల్, దౌల్తాబాద్ తహసీల్దార్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10గంటలకు బతుకమ్మ చీరల పంపిణీపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ సమావేశం గదుల్లో జరిగే సదస్సులకు వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు, డీలర్లు, గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు హాజరు కావాలని కోరారు.



లోకల్ వాయిస్

సరుకులు ఇవ్వడం లేదు



అంగన్‌వాడీల్లో బాలింతలకు అందిస్తున్న గుడ్లు, పౌష్టికాహారం అందించడం గందరగోళంగా ఉంది. గర్భిణిలు కాన్పునకు పుట్టింటికి వస్తే వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కానీ సరుకులు అందించకుండా సతాయిస్తున్నారు.

- అరుణ, పాలబాయితండా, బొంరాస్‌పేట

వానకాలం కష్టాలు తీర్చాలి



మహంతీర్ నుంచి బొంరాస్‌పేటకు వానకాలంలో వెళ్లలేని పరిస్థితి. పెద్దవాగు భారీ వానలకు పారితే ఊళ్లోనే ఉండాల్సిన పరిస్థితి. దేవనూరు వైపు బ్రిడ్జి ఉన్నా అక్కడి నుంచి వెళ్లాలంటే 12 కిలోమీటర్లు అదనంగా వెళ్లాల్సి ఉంది.

- బసప్ప, మహంతీపూర్, బొంరాస్‌పేట





దూరం తెలిసేదెలా?

బొంరాస్‌పేట: మండల పరిధిలో ఉన్న బీజాపూర్– హైదరాబాద్ అంతర్రాష్ట్ర రహదారిపై కిలోమీటర్ తెలిపే రాళ్లు, గ్రామాల బోర్డులు పిచ్చిమొక్కలతో కమ్ముకున్నాయి. వాహనదారులు, ప్రయాణికులకు దూరం తెలియక పోవడం, గ్రామాలకు వెళ్లే దారి తెలియక తికమకపడుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి పిచ్చిమొక్కలు తొలగించాలని కోరుతున్నారు.

కొడంగల్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఏర్పాటు

కొడంగల్ : పట్టణంలోని స్థానిక మున్సిఫ్ న్యాయస్థానం పరిధిలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీని ఏర్పాటు చేశారని న్యాయవాది భవనప్ప ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల లీగల్ సరీ్వసెస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్‌రెడ్డి ప్రొసీడింగ్స్ ఇచ్చారని పేర్కొన్నారు. మొత్తం ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారని అన్నారు. కమిటీలో ఒక్కో నాయవాది వారికి కేటాయించిన రెండు నెలల పాటు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయపరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. సభ్యులుగా న్యాయవాదులు సుధాకర్‌రెడ్డి, మురళీమోహన్ నామాజీ, దేవిగారి భవనప్ప, సి.మల్లేశం, కె.రాములును నియమించారు.

తాండూరు ఎక్సైజ్ సీఐకి ఘనంగా వీడ్కోలు

తాండూరు: తాండూరు ఎక్సైజ్ సీఐ భరత్ భూషణ్ సేవలు మరువలేనివని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు అన్నారు. తాండూరు ఎక్సైజ్ సీఐగా పని చేసి నల్గొండ జిల్లాకు బదిలీపై వెళ్లిన భరత్‌భూషణ్‌కు ఆదివారం సాంసర్ రెస్టారెంట్‌లో ఘనంగా సన్మానించారు.


ఉరుసుతో బెదురు

ఉరుస్తున్న పాఠశాలల తరగతి గదులు
విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం


బొంరాస్‌పేట: కాలం చెల్లుతున్న పాఠశాలల గదులు ప్రస్తుతం కురుస్తున్న వానలకు ఉరుస్తున్నాయి. మండలంలోని పాఠశాలలకు మండల విద్యా వనరుల కేంద్రం నిదర్శనంగా మారింది. మండలంలోని వివిధ పాఠశాలల భవనాలు వర్షాలతో ప్రమాదకరంగా తయారయ్యాయి. దీంతో నీరుగారుతూ ఇంతకింతకు నెర్రెలు బారుతూ భవనాలు కూలేందుకు సిద్ధమవుతున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళనలో కాలం గడుపుతున్నారు. మండలంలోని బుర్రితండా, బోడబండతండాతోపాటు శిథిలావస్థలోని రేగడిమైలారం, వడిచర్ల పంచాయతీ పరిధిలోని ఏనెమీది తండా, నాజ్‌ఖాన్‌పల్లి పాఠశాలల పాత భవనం ప్రమాదకరంగా మారింది. ఇనుప చువ్వలు తేలాయి. ఎప్పుడు కూలుతాయోననే ఆందోళన కలిగిస్తున్నాయి. ఇక మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం కంప్యూటర్ గది, సమావేశం హాలు పైకప్పు నీరుకారుతూ ఉన్నాయి. గోడలు తడుస్తున్నాయి. నాజ్‌ఖాన్‌పల్లితోపాటు ఆయా పాఠశాలల్లో అదనపు గదులున్నా పక్కనే శిథిలావస్థలో ఉన్న గదులు ప్రమాదభరితంగా మారాయి. కూల్చివేయడం లేదా, మరమ్మతు నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. పలు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న అదనపు గదుల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, నిర్మాణ పూర్తయిన అదనపు గదులను ప్రారంభించి వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు. మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు నివేదించామని, నిధులు మంజూరైతే ఆయా ఎస్ఎంసీలు మరమ్మతులు చేసుకోవచ్చునని ఎంఈఓ రాంరెడ్డి చెప్పారు.



రేగడిమైలారంలో పాచి ఏర్పడిన పాఠశాల



ఏనెమీదితండా పాఠశాలలో పాతభవనం



నీరుగారుతున్న ఎమ్మార్సీలోని కంప్యూటర్‌గది

వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్ రూరల్ : ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తెలిపారు. కొడంగల్‌లోని మార్కెట్ యార్డు ఆవరణలో ఆదివారం గుండె వ్యాధులకు సంబంధించిన వైద్య శిబిరం నిర్వహించారు. యునాని డాక్టర్ సయ్యద్ జలీల్ హుస్సేన్‌ను ఘనంగా సన్మానం చేశారు. ఎలాంటి శస్త్ర చికిత్స లేకుండా క్రమ పద్ధతిలో యునాని మందులను వినియోగించడం గుండెకు సంబంధించిన వ్యాధులు పూర్తిగా నయమవుతాయని తెలిపారు. 125 మందికి పరీక్షలు నిర్వహించి 10 రోజులకు సరిపడే మందులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్, సీనియర్ సిటిజన్స్ లీగ్ సభ్యులు అబ్దుల్‌కరీం షాహిద్, రతన్‌లాల్ లహోటి, అలీ, యూసుఫ్, నాయకులు నరహరివాిష్ట, నర్సోజీ, నారాయణగౌడ్, జయతీర్ధాచారి, ముక్తార్, దాసప్ప, అడ్వకేట్ రాములు, తాహేర్‌పాషా, డాక్టర్ రవీంద్ర యాదవ్, ఉప సర్పంచ్ ఎస్ఎం.గౌసన్ ఉన్నారు.

నిజాయితీతో ప్రజలకు సేవ చేయాలి

• ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


కుల్కచర్ల: ప్రభుత్వ అధికారులు ఎక్కడ పని చేసినా వారి సేవలు ప్రజలు గుర్తించుకునే విధంగా ఉండాలని, అప్పుడే జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బెస్ట్ ఎంప్లాయిస్ అభినందన సభ నిర్వహించారు. సభలో సీఐ నాగేశ్వర్‌రావు, ఎస్టీ హాస్టల్ వార్డన్ వెంకట్ జిల్లా స్థాయి ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు. వీరికి కుల్కచర్ల మండల కేంద్రంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారు పేరు గిరిజనులని అన్నారు. తండాలలో ఉన్న గిరిజనులు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. గిరిజన తండాలలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పలు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

చిట్లపల్లి దర్గాలో ప్రత్యేక పూజలు

కొడంగల్ : కేంద్ర మాజీమంత్రి జైపాల్‌రెడ్డి, టీడీపీనాయకుడు తిరుపతి రెడ్డి మండల పరిధిలోని చిట్లపల్లి దర్గాలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. దర్గాను దర్శించుకొని ప్రార్ధనలు చేశారు.



దర్గాలో పూజలు చేస్తున్న జైపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి

అధికార్ల ఫోన్ నంబర్లు

దౌల్తాబాద్ మండల ఉపాధి హామీ ఫీల్డ్‌అసిస్టెంట్ల ఫోన్

కుదురుమళ	వెంకటయ్య	70955-03946
బాలంపేట	శ్రీనివాస్‌రెడి	70955-03952
నందారం	శ్రీనివాస్	70955-03936
ఇండాపూర్	మల్లప్ప	70955-04483
గోకఫసల్‌వాద్	అనంతయ్య	70955-03945
పోల్కంపల్లి	సురేందర్‌రెడి	70955-03943
తిమ్మారెడ్డిపల్లి	రాములు	70955-03948
దేవర్‌ఫసల్‌వాద్	అనిత	70955-03944
గుండేపల్లి	వెంకటేష్	70955-03950
సురాయిపల్లి	యశోద	70955-03947
టెక్నికల్ అసిస్టెంట్లు...		
వీరేషలింగం		70955-03941
ఆంజనేయులు		70955-59720
ఇషాక్‌హెరాల్డ్		70955-50119
నర్సింలు		70955-12678



సారూ.. ట్యాంకు నింపరూ..



సాల్వీడ్ తండాలో తాగు నీటి కోసం ఏర్పాటు చేసిన నీటి ట్యాంక్ వృథాగా మారింది. గ్రామంలో 20 లక్షల రూపాయలు వెచ్చించి 40 వేల లీటర్ల ట్యాంక్‌ను నిర్మించారు. నిర్మించి ఆరు సంవత్సరాలు అవుతున్నా నేటికీ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా చేయడంలేదు. ఎందుకు నిర్మించారో తెలియడంలేదని స్థానికులు చెబుతున్నారు.

- కుల్కచర్ల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90102 99041

రోడ్లు అధ్వానం..

నాణ్యత కృష్ణార్పణం

- అడుగడుగునా గుంతలే..
- వేసిన రెండు నెలలకే ఛిద్రం
- కోట్లు ఖర్చు చేసినా ప్రయోజనం శూన్యం
- తరుచూ ప్రమాదాలు.. పట్టించుకోని అధికారులు

పరిగి:

రోడ్లు అధ్వానంగా మారాయి. అంతా గుంతల మయంగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాస్త చినుకులు పడ్డా గుంతల్లో నీరు చేరుతోంది. దీంతో ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి తలెత్తుతోంది. రోడ్ల నిర్మాణంలో నాణ్యత కొరవడటంవల్లే మూన్నాళ్ల ముచ్చటగా మారాయని సర్వత్రా ఆరోపణలు వినవస్తున్నాయి.. రోడ్డు వేసే సమయంలో నాణ్యతపై తీవ్ర ఆరోపణలు ఎదురైనా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో రెండు నెలలు తిరక్కుండానే రోడ్లకు కాలం చెల్లాయి.

అనేక చోట్ల రోడ్లు ఛిద్రం

పరిగి ప్రాంతంలో అనేక చోట్ల రోడ్లు పాడయ్యాయి. ఇటీవల కురురుస్తున్న వర్షాలకు రోడ్లపై నడకా కష్టంగా మారుతోంది. పరిగిలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వేసిన రోడ్లు అధ్వానంగా మారాయి. రోడ్ల నిర్మాణ పనులు ఎక్కువ శాతం తక్కువకు టెండర్ వేయటంతోనే నాణ్యత గాలిలో దీపంలా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నా.. అధికారులు పట్టించుకోలేదు. రోడ్లు వేసే సమయంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినా పట్టనట్టు కాంట్రాక్టర్లకు కొమ్ము కాశారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా నాణ్యత లేని రోడ్డుకు క్వాలిటీ కంట్రోల్ అధికారులు సైతం సర్టిఫికెట్ ఇవ్వటం పలు విమర్శలకు తావిస్తోంది. పరిగి మేయిన్‌రోడ్డు, వివేకానంద చౌరస్తా, కొడంగల్ చౌరస్తాలో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

సుల్తాన్‌పూర్ రోడ్డుదీ అదే దుస్థితి..

సుల్తాన్‌పూర్ రోడ్డు గుంతల మయంగా మారింది. పరిగి నుంచి సుల్తాన్‌పూర్ మీదుగా దోమ వెళ్లే రోడ్డు మరీ అధ్వానంగా తయారయ్యింది. బీటీ చేసి సంవత్సరం తిరక్కుండానే పూర్తిగా నాశనమయ్యాయి. ఇదే సమయంలో ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు చేరాయి. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించినప్పటికీ నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.





పరిగిలోని వివేకానంద చౌరస్తాలో రోడ్డు దుస్థితి.. (ఇన్‌సెట్‌లో) వికారాబాద్ వెళ్లే దారి ఇలా..

న్యూస్ బాక్స్

సంక్షేమ ఫలాలు అందరికీ చేరాలి



సయ్యద్‌మల్కాపూర్‌లో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న భాస్కర్, ఖదీర్

పరిగి: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషిచేయాలని సర్పంచుల సంఘం పరిగి మండల అధ్యక్షుడు భాస్కర్ అన్నారు. ఆదివారం సయ్యద్ మల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సర్కారు గతంలో ఎన్నడు లేని విధంగా ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తోందని అన్నారు. ఆ పథకాలు ప్రజలకు చేరినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో ఖదీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

పరిగి: వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం పరిగిలో ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లికార్జున్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరిగిలోని మినీస్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

నిజాయితీతో సేవ చేయాలి

- అప్పుడే ప్రజల్లో గుర్తింపు
- ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



సీఐ నాగేశ్వర్‌రావు, వార్డన్ వెంకట్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, గిరిజన సంఘాల నాయకులు

కుల్కచర్ల:

ప్రభుత్వ అధికారులు ఎక్కడ పని చేసినా వారి సేవలు ప్రజలు గుర్తించుకునే విధంగా ఉండాలని, అప్పుడే జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బెస్ట్ ఎంప్లాయీస్ అభినందన సభ నిర్వహించారు.

సభలో సీఐ నాగేశ్వర్‌రావు, ఎస్టీ హాస్టల్ వార్డన్ వెంకట్ జిల్లా స్థాయి ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు. వీరికి కుల్కచర్ల మండల కేంద్రంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారు పేరు గిరిజనులని అన్నారు. తండాలలో ఉన్న గిరిజనులు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు.

ఉద్యోగులు ఎక్కడ పనిచేసినా నీతి నిజాయితీతో పనిచేయాలని తప్పని సరిగా రాష్ట్రసాయిలో, జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు తప్పకుండా అందుతాయని అన్నారు. గిరిజన తండాలలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పలు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



వెండితెర



వివేకం: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
జయ జానకి నాయక: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
నేనే మంత్రి.. నేనే రాజు: భవాని 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
సెల్ 9666949797

వినాయక.. విజయదాయక..



పరిగి: ధర్మశాలలో ఏర్పాటు చేసిన గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు..



పరిగి: టీచర్స్‌కాలనీలోని హనుమాన్ దేవాలయంలో భజనలు చేస్తున్న ఉత్సవ సమితి సభ్యులు



పరిగి: వల్లభనగర్‌లో బాలవినాయకుడి వద్ద చిన్నారులు

- పూజలందుకుంటున్న గణనాథులు
- వాడవాడలో ఆధ్యాత్మిక సందడి

పరిగి: పట్టణంలోని ఆయా కాలనీల్లో కొలువుదీరిన గణనాథులు పూజలందుకుంటున్నాయి. ఆదివారం కొన్ని మండపాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండగా మరి కొన్ని చోట్ల భజనలు చేస్తున్నారు. అంతటా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పలువురు ప్రముఖులు వినాయక విగ్రహాలను దర్శించకుంటున్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

పరిగి మండల పరిధిలోని మిట్టకోడూర్ గ్రామంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పార్టీ పటిష్టత విషయంలో గ్రామస్తులతో సమావేశమై పలు అంశాలు చర్చించారు.

అనంతరం గ్రామ కమిటీతో కలిసి మండపాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాలను దర్శించుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాముయాదవ్, నాయకులు బాలకృష్ణారెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

కుల్కచర్ల: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణనాథులు మూడో రోజు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాయి. మండల కేంద్రంలో దళిత యువశక్తి యువజన సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకులకు డీసీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బీంరెడ్డి ,ప్రెమ్‌ప్రకాశ్‌రెడ్డి, యువజన సంఘం నాయకులు భరత్‌కుమార్, బుచ్చయ్య, వెంకట్‌రాములు, వెంటకయ్య, బాలకృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



పరిగి: మిట్టకోడూర్‌లో బీజేపీ నాయకుల పూజలు



కుల్కచర్ల: డీసీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడి పూజలు



కుల్కచర్ల: రజక సంఘం ఆధ్వర్యంలో..

న్యూస్ బాక్స్

‘టీఆర్ఎస్‌కు పెరిగిన ప్రజాదరణ’

వికారాబాద్: టీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజాదరణ పెరుగుతోందని పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ అన్నారు. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో వైస్ ఎంపీపీ అంజయ్యగౌడ్ పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలకు దిగుతున్నారన్నారు. ఇకముందు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేలా ప్రతీ గ్రామానికి పైపులైన్ వేసి ఓహెచ్ఆర్ ట్యాంకులు చేపట్టారాన్నారు. మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల మరమ్మతులు కొనసాగుతున్నాయన్నారు. గ్రామాల్లో తట్టెడు మట్టిపోయని కాంగ్రెస్ నాయకులు ఉనికి కోసం ప్రభుత్వంపై, సీఎం కేసీఆర్ కుటుంబంపై ఆసత్యా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవాబుపేట: బ్యాంకుల సేవలను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకుని తద్వారా అభివృద్ధి చెందాలని కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ కామేశ్వర్‌రావు అన్నారు. నారెగూడ (పూలపల్లి) కెనరా బ్యాంకులో క్రెడిట్ క్యాంపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. బ్యాంకు పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను రైతులు, బ్యాంకు ఖాతాదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంకు ఎప్పుడు రైతుల శ్రేయస్సు కోసం పని చేస్తుందన్నారు. హౌజింగ్, కార్, ట్రాక్టర్, టూ వీరల్, ఎడ్ల బండి, వ్యాపార, తదితర రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తే మరిన్ని రుణాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మేనేజర్ బాబురావ్, సిబ్బంది, సర్పంచ్ తిరుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

పరిగి:

ప్రోగ్రెసీవ్ రికగ్నైజ్డ్ యూనియన్(పీఆరీయూ) పరిగి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం పరిగిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం పరిగి మండల శాఖ అధ్యక్షుడిగా ఈ. విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఉస్మాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారితో పాటు నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అసోసియేట్ అధ్యక్షుడిగా కె. శ్రీశైలం, శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా రుక్మిణి, మహిళా కార్యదర్శిగా అనురాధ, కార్యదర్శిగా రవీందర్, ఉపాధ్యక్షులుగా మధుకర్‌రెడ్డి, ఇతర కార్యదర్శులుగా జైపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింహులు, బాలకృష్ణ, లాలయ్య, ఉపాధ్యక్షులుగా శ్యాంసుందర్, రఘువీర్, ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, బలరామ్, విజయ్ భాస్కర్‌రెడ్డి, మహిళా కార్యదర్శిగా తస్లీంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఎన్నిక అనంతరం ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు..

ఉత్సవాల్లో ఔన్నత్యాన్ని చాటుదాం

- ఊరేగింపు శాంతియుతంగా నిర్వహించాలి
- వినాయక ఉత్సవ సమితి సమావేశంలో అధ్యక్షుడు భీమయ్య



ధర్మశాలలో ఏర్పాటు చేసిన ఉత్సవ సమితి సమావేశంలో మాట్లాడుతున్న భీమయ్య

పరిగి:

ఉత్సవాల ద్వారా మన హిందూ ధర్మం గొప్పదనం.. ఔన్నత్యాన్ని చాటి చెబుదామని పరిగి వినాయక ప్రధాన ఉత్సవ సమితి అధ్యక్షుడు భీమయ్య అన్నారు. ఆదివారం పరిగిలోని ధర్మశాలలో ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆయా మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉత్సవాలు, నిమజ్జనం, సాంస్కృతిక కార్యక్రమాల విషయంలో పలు తీర్మానాలు చేశారు. శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ఉత్సవాలు నిర్వహిద్దామన్నారు. ఊరేగింపు సైతం ప్రశాంతంగా జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.ఆంజనేయులు, నార్మాక్స్ డారక్టర్ ప్రవీణ్‌రెడ్డి, ఉత్సవ సమితీ ప్రధాణ కార్యదర్శి నాగేశ్వర్, కోశాధికారి బాలకృష్ణారెడ్డి, నాయకులు కె. హన్మంతు, నరోత్తంరెడ్డి, ఆర్.శ్రీను, సత్యంసేట్, చిన్ననర్సింహులు, ఈ.కృష్ణ, ముకంద్‌శేఖర్, విజయ్, నందు, గోపి, మొగులయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.



మినుము, పెసర నూర్పిళ్లు జోరందుకున్నాయి. పలు గ్రామాల్లో రైతులు పొలాల నుంచి మినుము పంటను సమీపంలోని రోడ్లపై ఆరబోసి నూర్పిళ్లు చేస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. - కరన్‌కోట్:

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9985223745

ఆశాజనకంగా ఖరీఫ్

- కళకళలాడుతున్న వర్షాధార పంటలు
- పత్తి, కందిపైనే రైతుల ఆశలు
- భారీ వర్షాలు కురిస్తే వేసంగికి ప్రాణం

బషీరాబాద్:

ఈ ఏడాది ఖరీఫ్‌లో ఇప్పటి వరకూ అనుకున్న మేర వర్షాలు కురవకపోయినా.. వర్షాధార పంటలు ఆశాజనకంగానే ఉన్నాయి. మండలంలో ఎక్కువగా వాణిజ్య పంట పత్తి, పప్పు దినుసు పంటలు కంది, పెసర, మినుము ఎక్కువగా పండిస్తారు. 90 శాతం మేర భూములు వర్షాధార అనుకూల భూములు ఉండడంతో ఖరీఫ్‌లో మాత్రమే పదివేల ఎకరాల్లో పంటలు పండుతున్నాయి. అయితే గత పదిహేను రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు పత్తి, కంది పంటలు కళకళలాడుతున్నాయి. రైతులు కూడా పంటల దిగుబడులపై గంపెడు ఆశతో ఉన్నారు. మండలంలోని జీవన్గీ, క్యాద్గిర, గంగ్వార్, మంతట్టి, రెడ్డిఘనాపూర్, గొట్టిగకుర్దు, గొట్టిగకలాన్, నవల్గ, పర్వత్‌పల్లి, నీళ్లపల్లి ప్రాంతాల్లో పత్తి ఎక్కువగా సాగుచేస్తున్నారు. ఇందులో అంతర పంటలుగా పెసర, మినుము వేశారు. అయితే వర్షాభావ పరిస్థితుల కారణంగా మినుము, పెసర పంటలు అనుకున్న స్థాయిలో దిగుబడి రాకపోవడంతో.. ప్రధాన పంటలైన పత్తి, కంది సాగుపై దృష్టి సారించారు. ఎలాగైనా పంటను కాపాడుకోవాని పత్తి పంటలకు వారంలో రెండు సార్లు పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు.



ఏపుగా పెరిగిన కందిపంట

వరి సాగు అంతంతే...

మిషన్ కాకతీయతో మండలంలోని దాదాపు అన్ని చెరువుల్లో అభివృద్ధి పనులు చేశారు. కానీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురువక పోవడంతో వరి సాగుకు కొద్దిమేరకే పరిమితం చేశారు. మండలంలో పెద్ద జలాశయాలు లేకపోవడంతో వరి సాగు ఖరీఫ్‌లో కేవలం 10శాతం మాత్రమే సాగవుతోంది. కాశీంపూర్, కొర్విచెడ్, గంగ్వార్, ఇందర్‌చెడ్, దామర్‌చెడ్, మైల్వార్, కంసాన్‌పల్లి, బషీరాబాద్, నావంద్గి, మంతన్‌గౌడ్ తదితర గ్రామాలలో బోరు బావుల కిందా తరిపంటలు సాగు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలో జీవన్గీ, నావంద్గీ, ఇదంర్‌చెడ్ ఎత్తిపోతలు నడవకపోవడంతో తరిపంటల విస్తీర్ణం పడిపోయింది. మండలం పరివాహకంగా సుమారు 12 కిలోమీటర్ల మేర కాగ్నా నది ప్రవహిస్తున్న ఒక్క ఆనకట్ట కూడా నిర్మించకపోవడంతో వర్షాకాలంలో వందల క్యూసెక్కుల వరద నీరు వృథాగా తరలిపోతోంది. ప్రభుత్వం కర్ణాటక మాదిరి కాగ్నాపై ఆనకట్టలు నిర్మించి ఎత్తిపోతలను పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తే వర్షాధార పంటలతో పాటు మండలం మొత్తం తరి పంటలు సాగుచేయవచ్చని రైతులు చెబుతున్నారు. మొత్తానికి వర్షాధార పంటలు కొంత మేర ఆశాజనకంగా ఉండడంతో రైతులు పంట దిగుబడిపై ఆశతో ఉన్నారు. ఇప్పటికైనా భారీ వర్షాలు కురిస్తే వేసంగి పంటలకు అనుకూలంగా ఉంటుందని చెబుతున్నారు. వానలు విస్తారంగా పడాలని కోరుకుంటున్నారు.

zone guide

ప్రమాదమని తెలిసినా..



సైడ్‌వాల్ లేక ప్రమాదకరంగా ఉన్న మెట్లు

కరన్‌కోట్: చదువులు సాగాలంటే ప్రమాదమని తెలిసినా కూడా ముందుకు సాగాల్సిన పరిస్థితి నెలకొంది. తాండూరు మండలం బెల్కటూరు గ్రామంలోని పాఠశాలలో పైఅంతస్తులోని తరగతి గదులకు రాకపోకలకు మెట్ల పక్కన సైడ్‌వాల్ లేక ప్రమాదకర పరిస్థితి మారింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని విద్యార్థులు, సిబ్బంది ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

డ్రైవర్లకు డిజిటల్ గుర్తింపు కార్డుల అందజేత



బషీరాబాద్: బషీరాబాద్ మండలంలోని ప్రైవేటు వాహనాలు నడిపే డ్రైవర్లకు ఓ స్వచ్ఛంద సంస్థ జారీ చేసిన డిజిటల్ గుర్తింపు కార్డులను ఎస్‌ఐ షర్ఫొద్దీన్ ఆదివారం అందజేశారు. మండలంలో అటోలు, జీపులు, లారీలు నడిపిస్తున్న డ్రైవర్లకు డిజిటల్ గుర్తింపు కార్డులు వచ్చాయని, ఆదివారం 150 మందికి వీటిని డ్రైవర్లకు ఇచ్చినట్లు చెప్పారు.

తాండూరులో కూరగాయల ధరలు.. కిలోకు

టమాట	రూ.50	బీన్స్	రూ.50
ఆలుగడ్డ	రూ.20	బీర	రూ.40
దొండ	రూ.50	కాకర	రూ.40
క్యారెట్	రూ.80	వంకాయ	రూ.40
ఉల్లి	రూ.35	చిక్కుడు	రూ.40
పచ్చి మిర్చి	రూ.40	క్యాలీఫ్లవర్	రూ.30
క్యాబేజి	రూ.30	కీర	రూ.40
బెండ	రూ.40	క్యాప్సికం	రూ.60

యంగ్‌లీడర్స్ సేవలు విస్తరిస్తాం



తాండూరులో మాట్లాడుతున్న రోహిత్‌రెడ్డి

తాండూరు, పెద్దేముల్: యంగ్‌లీడర్స్ సంస్థ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని ఆ సంస్థ ఫౌండర్, అధ్యక్షుడు పైలెట్ రొహిత్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల గాజీపూర్‌లో యంగ్ లీడర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షల శిబిరానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. రెండు నెలల్లో లక్ష మందికి రక్త పరీక్షలు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని స్పష్టంచేశారు. సర్పంచ్ ఆనందలక్ష్మి, ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు వెంకటచారి మాట్లాడుతూ.. బంగారు తెలంగాణకు యువత ఎంతో కృషి ఉందన్నారు. మారుమూల గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయటం ఎంతో ఆనందంగ ఉందని తెలిపారు. నియోజకవర్గ యంగ్‌లీడర్ ఫౌండర్ మురళీగౌడ్, విజయకుమార్, రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాలు అభినందనీయం..

యువజన సంఘం సభ్యులు రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని యంగ్‌లీడర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని యువసేన వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. యంగ్ లీడర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు విజయ్, స్థానిక యువజన సంఘం నాయకులు కృష్ణ, రాకేష్, రఘునందన్, ఇమ్రాన్, అజయ్, చంద్రశేఖర్, అశోక్, నర్సింహులు, రవీకాంత్‌రెడ్డి, అజయ్‌కుమార్, శ్రీనివాస్, రాకేష్, రఘుముదిరాజ్ తదితరులు ఉన్నారు.



వెండితెర



వివేకం: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
అర్జున్‌రెడ్డి: శాంత్‌మహల్ 11.00, 2.00, 6.00, 9.00
ఫిదా: శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30
జయ జానకి నాయక: చంద్ర 11.00, 2.00, 6.00, 9.00

అంతర్గత రోడ్లు అధ్వానంగా

చంద్రవంచలో అధ్వానంగా మారిన రోడ్లు, మురుగు కాల్వలు స్థానికులకు ఇబ్బందికరంగా మారాయి. అంతర్గత రహదారులు డ్రైనేజీని తలపిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

- కరన్‌కోట్:



ఎక్సైజ్ సీఐకి ఘనంగా వీడ్కోలు

తాండూరు: తాండూరు ఎక్సైజ్ సీఐ భరత్ భూషణ్ సేవలు మరువలేనివని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు అన్నారు. తాండూరు ఎక్సైజ్ సీఐగా పని చేసి నల్గొండ జిల్లాకు బదిలీపై వెళ్లిన భరత్‌భూషణ్‌కు ఆదివారం సాంసర్ రెస్టారెంట్‌లో ఘనంగా వీడ్కోలు సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాండూరు ఎక్సైజ్ పోలీసులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు స్థానికగౌడ సంఘం నాయకులు, టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పురుషోత్తంరావు మాట్లాడుతూ.. తాండూరులో కల్తీ కల్లు అరికట్టడంలో సీఐ ప్రత్యేక చొరవ చూపారన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్, ఎక్సైజ్ సీఐ తుక్యానాయక్, యాలాల ఎంపీపీ సాయన్నగౌడ్, యాలాల పీఏసీఎస్ చైర్మన్ సిద్రాల శ్రీనివాస్, తాండూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజుగౌడ్, నాయకులు నర్సింహులుగౌడ్, రాంలింగారెడ్డి ఉన్నారు.

లోకల్ వాయిస్

పనుల్లో వేగం పెంచాలి



నావంద్గీ ఎత్తిపోతల పనుల్లో వేగం పెంచాలి. వచ్చే రబీ సీజన్ వరకు ఆయకట్టు ప్రాంతం కింద ఉన్న సాగు భూమికి పూర్తి స్థాయిలో సాగునీరు అందించేలా కార్యచరణ చేపట్టాలి. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు ఇంకా సర్వేల దగ్గరనే సాగుతున్నాయి. ఇలా అయితే ఇంకా యేడాదైన పనులు పూర్తికావు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పనుల్లో వేగం పెరిగేలా చర్యలు తీసుకోవాలి.

- గాల్ల వీరన్న, రైతు, నావంద్గీ

సీసీ రోడ్లు నిర్మించాలి



ఎక్మాయి గ్రామంలోని అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. వర్షాకాలంలో చిత్తడిగా మారి ప్రజలు, వాహనదారులు జారి పడుతున్నారు. ప్రభుత్వం కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించాలి. మురుగు నీరు రోడ్ల మీదకు రాకుండా డ్రైనేజీ కాల్వలు నిర్మించాలి. లేదంటే ప్రజు ప్రమాదాల బారిన పడక తప్పదు. అధికారులు స్పందించాలి.

- నర్సింహులు, ఎక్మాయి

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవాబుపేట: బ్యాంకులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకుని తద్వారా అభివృద్ధి చెందాలని కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ కామేశ్వర్ రావ్ అన్నారు. మండలంలోని నారెగూడ (పూలపల్లి) కెనరా బ్యాంకులో క్రెడిట్ క్యాంపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను రైతులు, బ్యాంకు ఖాతాదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంకు ఎప్పుడు రైతుల శ్రేయస్సు కోసం పని చేస్తుందన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు



తాండూరు: గణనాథుడికి డీఎస్పీ పూజలు




కరన్‌కోట్: గణనాథుడి వద్ద రోహిత్‌రెడ్డి, యువత, చిన్నారులు



కరన్‌కోట్: దోబిగల్లి యువజన సంఘం గణేశుడు



పెద్దేముల్: గాజీపూర్‌లో పూజలు



కరన్‌కోట్:ఏకదంతుడితో చిన్నారులు



శాంతినగర్‌లో వినాయకుడికి నమస్కరిస్తున్న చిన్నారులు

తాండూరు: తాండూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో వెలిసిన గణనాథుడు భక్తులతో పూజలందుకుంటున్నాడు. డీఎస్పీ రామచంద్రుడు ఆదివారం స్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజుగౌడ్, మున్సిపల్ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింహులు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

గల్లీల్లో గణనాథుల సందడి..

తాండూరు టౌన్: గణేశ్ నవరాత్రులను పురస్కరించుకుని తాండూరు పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. ఎటువైపు చూసినా వినాయక ప్రతిమలు దర్శనమిస్తున్నాయి. వందలాది సంఖ్యలో గల్లీగల్లీలో భక్తులు విగ్రహాలను ఏర్పాటుచేశారు. ఉదయం, సాయంత్రం పెద్ద ఎత్తున మండపాల్లో పూజ, భజన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

సమాజ సేవలో ముందుండాలి..

కరన్‌కోట్: యువత భక్తితోపాటు సామాజిక సేవలోనూ ముందుడాలని యువనాయకుడు యంగ్ లీడర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఫైలెట్ రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం తాండూరు మండల పరిధిలోని కరన్‌కోట్ గ్రామంలో అయన పర్యటించారు. ఆయన వెంట గ్రామానికి చెందిన యువకులు పెద్దఎత్తున తరిలివచ్చారు. అనంతరం గ్రామంలో వివిధ యువజన సంఘాలు ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో జరిగిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గోన్నారు. సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణ, నాయకులు, విజయ, రఘు, రఘునందన్, రాకేష్, అశోక్, అనిల్, రవికాంత్ ఉన్నారు.

గాజీపూర్‌లో..

పెద్దేముల్: టీఆర్ఎస్ నాయకుడు ఫైలెట్ రోహిత్‌రెడ్డి పెద్దేముల్‌లోని వాడవాడలో తిరిగి గణనాథులను దర్శించుకున్నారు. ఆయనతో పాటు సర్పంచ్ ఆనందలక్ష్మి , యంగ్‌లీడర్ ఫౌండేషన్ నాయకులు విజయకుమార్, రాఘవేందర్, మురళిగౌడ్, కృష్ణ పూజలు చేశారు. పెద్దేముల్ మంబాపూర్, కందనెల్లి, ఇందూరు, తట్టెపల్లి, అడ్కిచెర్లతో పాటు పలు గ్రామాల్లో భక్తులు మూడో రోజు ప్రత్యేక పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో..

కరన్‌కోట్: తాండూరు మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నవరాత్రులు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. యువజన సంఘాలు, కుల సంఘాలు, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాల వద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భజనలు, సంకీర్తనలు చేపడుతున్నారు. భక్తులకు అన్నదానం పెడుతున్నారు.

ప్రత్యేక పూజలు..

బషీరాబాద్: మండలపాలలో కొలువుదీరిన గణనాథులు మూడో రోజు పూజలు అందుకున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామగ్రామాన ప్రతిష్ఠించిన గణనాథులకు భక్తులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని గణేషుని మండపంలో ఎంపీపీ కరుణఅజయ్‌ప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. బషీరాబాద్ సర్పంచ్ జయమ్మ పూజల్లో పాల్గొన్నారు.



బషీరాబాద్: నిమజ్జనానికి తరలుతున్న మట్టి గణపతి

మండలం ఏర్పడినా పాత పేరే



బంట్వారం(కోట్‌పల్లి): గతేడాది అక్టోబర్‌లో కోట్‌పల్లి మండలంగా ఏర్పడింది. అయినప్పటికీ స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోర్డును మాత్రం మార్చ లేదు. ఇప్పటికీ పెద్దేముల్ మండలంగానే ఉంది. ఇది చూసిన కోట్‌పల్లి గ్రామస్తులు నిత్యం విస్మయం వ్యక్తంచేస్తు న్నారు. మండలంగా ఏర్పడి దాదాపు 10 నెలలు కావస్తున్నప్పటికీ, ఇంకా బోర్డు ఎందుకు మార్చలేదని మండిపడుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

నిలిచిన నిర్మాణం

- ఇబ్బందిగా అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ
- స్థలం సరిపోక అవస్థలు పడుతున్న చిన్నారులు
- పట్టించుకోని అధికారులు



సుల్తాన్‌పూర్‌లో ఆగిపోయిన అంగన్‌వాడీ భవనం



జెడ్పీచైర్‌పర్సన్ వేసిన శిలాఫలకం

బంట్వారం: మండలంలోని సుల్తాన్‌పూర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోయింది. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. స్థానిక కమ్యూనిటీ హాలులో ప్రస్తుతం దీన్ని కొనసాగిస్తున్నారు. స్థలం సరిపోక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. 2010లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న పట్నం సునీతారెడ్డి అంగన్‌వాడీ భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఇందుకు అవసరమైన నిధులు కూడా జెడ్పీ నుంచి మంజూరు చేశారు. కాని అప్పట్లో పనులు చేపట్టిన గుత్తేదారు పిల్లర్ల స్థాయిలో నిర్మించి నిలిపేశారు. దాదాపు ఏడేళ్లు కావస్తున్నా పనులు మాత్రం పూర్తికాలేదు. ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఇప్పటికైనా వెంటనే స్పందించి అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వెంటనే పనులు చేపట్టాలి

నిధులు మంజూరైనప్పటికీ ఏళ్ల తరబడి పనులు పూర్తిచేయడంలేదు. కమ్యూనిటీ భవనంలోని ఒక గది ని వాడుకుంటున్నాం. దీంతో సరిపోను స్థలం లేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. స్టోర్ రూంలేక ఇబ్బందిగా ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి. ఆగిపోయిన భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి.



– రాములమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త

న్యూస్ బాక్స్

టీఆర్‌ఎస్‌కు పెరిగిన ప్రజాదరణ

– పార్టీ మండల అధ్యక్షుడు సురేష్



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

వికారాబాద్: టీఆర్ఎస్ ప్ర భుత్వం పట్ల ప్రజాదరణ బాగా పెరిగిందని పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ అన్నారు. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో వైస్ ఎంపీపీ అంజయ్యగౌడ్ పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలకు దిగుతున్నారన్నారు. ఇకముందు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేలా ప్రతీ గ్రామానికి పైపులైన్ వేసి ఓహెచ్ఆర్ ట్యాంకులు చేపట్టారాన్నారు. మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల మరమ్మతులు కొనసాగుతున్నాయన్నారు. గ్రామాల్లో తట్టెడు మట్టిపోయని కాంగ్రెస్ నాయకులు ఉనికి కోసం ప్రభుత్వంపై, సీఎం కేసీఆర్ కుటుంబంపై ఆసత్యా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

రేపు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

పరిగి: వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం పరిగిలో ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లికార్జున్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

– కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ కామేశ్వర్‌రావ్



మాట్లాడుతున్న సీనియర్ మేనేజర్ కామేశ్వర్‌రావు

నవాబుపేట: బ్యాంకులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకుని తద్వారా అభివృద్ధి చెందాలని కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ కామేశ్వర్ రావ్ అన్నారు. మండలంలోని నారెగూడ (పూలపల్లి) కెనరా బ్యాంకులో క్రెడిట్ క్యాంపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను రైతులు, బ్యాంకు ఖాతాదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంకు ఎప్పుడు రైతుల శ్రేయస్సు కోసం పని చేస్తుందన్నారు. హౌజింగ్, కార్, ట్రాక్టర్, టూ వీరల్, ఎడ్లబండి, వ్యాపార, తదితర రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తే మరిన్ని రుణాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బాబురావ్, సిబ్బంది, సర్పంచ్ తిరుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



వెండితెర



నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
జయ జానకి నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30



కంచె కోసం కంప తరలింపు

ధారూరు: పశువులు, మేకలు, గొర్రెలు పంటల పొలాల్లో దూరి మేయడం గ్రామీన ప్రాంతాల్లో సహజం. ఈ కంపను రైతులు గతంలో పశువులతో తీసుకొచ్చేవారు. పశువులు తగ్గిపోవడంతో కంపను అడవి నుంచి ట్రాక్టర్లకు కట్టి కంపను తీసుకొచ్చి పొలం చుట్టూ నాటుతున్నారు. ఖర్చుతో కూడుకున్న పని అయినా పంటను కాపడుకునేందుకు ఇలా ట్రాక్టర్‌పై రైతులు కంపను తీసుకెళ్లడం సాక్షి ఆదివారం క్లిక్ అనిపించింది.

Zone Guide

సీపీఎస్ రద్దుకు తపస్ మద్దతు

వికారాబాద్ అర్బన్: సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవులకు తపస్ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశం, అంజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2004 తరువాత నియమింపబడ్డ ఉద్యోగులకు సీపీఎస్ విధానం గుదిబండగా మారినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి ప్రభుత్వానికి సేవలు చేసినా పదవి విరమణ తరువాత భద్రత లేకుండా పోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని ఎత్తివేసి పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని కోరారు. లేని ఎడల ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆందోళన మరింత తీవ్రమవుతుందని హెచ్చరించారు.

ఎస్సీ కార్పొరేషన్‌కు 480 దరఖాస్తులు

మోమిన్‌పేట: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణ పొందేందుకు 480 దరఖాస్తులు వచ్చాయి. మండల కార్యాలయంలో 26వ తేదీ నాటికి 480మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. 2017–18లో ఎస్సీ కార్పొరేషన్ కింది 55 మందికి రుణం ఇచ్చేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరుచేసింది. జనాభా ప్రాతిపదికన ఒక్కో గ్రామానికి మూడు కంటే ఎక్కువగా లబ్ధిదారులను ఎంపిక చేసే అవకాశంలేదు. ఒక్కో యూనిట్‌కు 9 దరఖాస్తుల చొప్పున వచ్చాయి. ఎక్కువగా మోమిన్‌పేటలో 90, కేసారంలో 80 దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ పోటీ ఎక్కువగానే ఉంది. వచ్చే వారంలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని ఎంపీడీఓ శైలజరెడ్డి తెలిపారు. లబ్ధిదారులను పారదర్శకంగా, లాటరీ ద్వారా ఎంపిక చేస్తామన్నారు.

చిన్న వర్షానికే చిత్తడి

- బురదమయంగా మారిన రోడ్లతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

వికారాబాద్ అర్బన్: పట్టణంలోని మధు కాలనీలో రోడ్లన్నీ దుర్భరంగా మారాయి. చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారి వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కాలనీలోని రోడ్లన్నీ బురదమయంగా మారాయి. కాలనీలోకి వెళ్లేందుకు మిషన్ స్కూల్ నుంచి ఒక రోడ్డు, ఎక్సైజ్ కార్యాలయం పక్క నుంచి మరో రోడ్డు ఉంది. వర్షానికి ఈ రెండు రోడ్లు చిత్తడిగా మారాయి. రోడ్ల పరిస్థితి చూసి కాలనీవాసులు బయటకు రావాలంటే ఇబ్బంది పడుతున్నారు. కాలనీలో చాలా చోట్ల వీధి దీపాలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కాలనీలో నాలుగు చోట్ల వినాయక మండపాలను ఏర్పాటుచేశారు. నిమజ్జనం సమయంలో ఊరేగింపు ఎలా తీసుకురావాలో కాలనీవాసులకు తోచడంలేదు. రోడ్లపై నల్ల మట్టి వేయాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్లపై కంకర, మట్టి పోసి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించాలని కోరుతున్నారు.



మధు కాలనీలో బురదమయంగా మారిన రోడ్డు



కాలనీలోకి వెళ్లే రోడ్డు

ఇంటర్వ్యూ

టి.స్వామి
వినాయక మంటపాల నిర్వహణ
డీఎస్పీ, వికారాబాద్ డివిజన్



ప్రశ్న: వికారాబాద్ డివిజన్‌లో ఎన్ని వినాయక మండపాలున్నాయి?
జవాబు: వికారాబాద్‌లో 217, మోమిన్‌పేటలో 106, నవాబుపేటలో 131, ధారూరులో 60, మర్పల్లిలో 85, బంట్వారంలో 62, కోట్‌పల్లిలో 80 వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు.
ప్రశ్న: డీజేకు అనుమతి ఉందా?
జవాబు: ఎట్టి పరిస్థితిలోనూ డీజేకు అనుమతిలేదు. మంటపాల వద్దకూడా ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకే సౌండ సిస్టం పెట్టాలి.
ప్రశ్న: మంటపాల వద్ద ఎలాంటి భద్రతలు తీసుకుంటున్నారు?
జవాబు: వికారాబాద్‌లో నాలుగు, ఐదు మంటపాలకు ఒక్కో టీంను ఏర్పాటుచేశాం. ఇప్పటికే రెండు పెట్రోలింగ్ వాహనాలు, నాలుగు బ్లూఫోర్స్ బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. పట్టణంలో ప్రత్యేకంగా ఆరు పికెటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశాం.
ప్రశ్న: నిర్వాహకులకు ఎలాంటి సూచనలు చేస్తున్నారు?
జవాబు: నాణ్యమైన వైర్లతో విద్యుత్ కలెక్షన్లు ఇవ్వాలి. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలి. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
ప్రశ్న: నిమజ్జనానికి ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?
జవాబు: నిమజ్జనానికి 100 మంది శిక్షణ సిబ్బంది, మహిళా పీఎస్, ప్రత్యేక సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం.
ప్రశ్న: వికారాబాద్‌లో నిమజ్జనం ఎక్కడ చేస్తున్నారు?
జవాబు: ఈ ఏడాది ఎబ్బనూరు చెరువులో అన్ని వినాయకులను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఆయా మండలాలు, గ్రామాల్లో జరిగే నిమజ్జనం ఆయా స్థానిక చెరువుల్లో చేస్తారు. చెరువుల్లోకి చిన్న పిల్లలు వెళ్లకుండా జాగ్రత్త పడాలి.

– అనంతగిరి:

విద్యార్థులకు ముగ్గుల పోటీలు



మాట్లాడుతున్న సర్పంచ్ మొగులయ్య

బంట్వారం: మండలంలోని తొర్మామిడి శ్రీవర సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొగులయ్య మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. ప్రతిఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. డబ్బు ఎంతగా సంపాదించిన మానసిక ప్రశాంతత లేకుంటే భవిష్యత్ ప్రశ్నార్థకమేనన్నారు. ఆపదలో ఉన్న వారికి తోచిన సాయం అందించాలన్నారు. ముగ్గులు, డ్యాన్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రకటించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బల్వంత్ రెడ్డి, పంది వెంకటయ్య, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే మూలస్తంభాలు

- ప్రభుత్వ పథకాలు పేదలకు చేరాలి
- ఎమ్మెల్యే కాలె యాదయ్య



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట: టీఆర్‌ఎస్‌కు కార్యకర్తలు మూల స్తంభాల్లాంటి వారని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని మాదిరెడ్డిపల్లికి చెందిన టీఆర్‌ఎస్ కార్యకర్త కుమ్మరి మల్లేశం గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతనికి ఉన్న టీఆర్‌ఎస్ బీమాతో రూ.2 లక్షల ప్రీమియం చెక్కును ఎమ్మెల్యే ఆదివారం మృతుని కుటుంబీకులకు అందజేశారు. ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగి కార్యకర్తలు మృతి చెందితే వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతోనే కేసీఆర్ కార్యకర్తలకు బీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేస్తోందన్నారు. మార్కెట్‌లో దళారీ వ్యవస్థను రూపుమాపడానికి ఈనామ్ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ ఫలాలు పేదలకు చేర్చడమే లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాండురంగారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి, సర్పంచ్ ఈశ్వరమ్మ, టీఆర్‌ఎస్ నాయకులు ఖదీర్, శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.